ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతి వారం తప్పక చదువుచున్నారా?

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56, సంచిక 336

విజయవాడ, బుధవారం 12-3-1969 THE ANDHRA PATRIKA ఉదయం *** 8 పుటలు 12 పైసలు

నీల్-కాల్
శ్రేష్ఠమైన ఫౌంటెన్‌సిరా
NEEL-KAAL INKS
For Superior pens
KALA PARISHAT P.B.No:329 GUNTUR-4. A.P

మధ్యప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం: సంయుక్త విధాయక్ దళ్‌లో చీలికలు

ముఖ్యమంత్రిపదవికి శ్రీగోవింద నారాయణ్‌సింగ్ రాజీనామా

కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ కలదని గవర్నరుకు శ్రీ డి.పి. మిశ్రా లేఖ

భోపాల్, మార్చి 11:

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్ సింగ్ తన సంకీర్ణ మంత్రివర్గం రాజీనామాను నేటి శిదయం గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డికి సమర్పించారు.

ఆయన రాజీనామాను గవర్నర్ ఆమోదించారు. శ్రీ సింగ్ సంయుక్త విధాయక్ దల్ నాయకురాలు రాజమాత విజయరాజసింధియా, ఐక్యసంఘటనలోని ఇతర పార్టీల నాయకులు శ్రీ వీరేంద్ర కుమార్ సక్లేచా (జనసంఘ్) శ్రీ శివప్రసాద్ చసేవురియా (ఎస్. ఎస్. పి.) తో కలసి రాజభవన్‌కు వెళ్లారు.

ముఖ్యమంత్రి పదవికి సారంఘర్ రాజా నరేష్ చంద్రసింగ్‌ను అధికారపక్షమైన సంయుక్త విధాయక్ దల్ ఎన్నుకున్నదని రాజమాత విడిగా గవర్నర్‌కు వ్రాసిన ఒక లేఖలో పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

తాను పరిస్థితిని పరిశీలించగలనని దల్ నాయకులకు గవర్నర్ చెప్పినట్టు తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా 297 మంది సభ్యులుగల శాసన సభలో, 119 మంది సభ్యులుగల రాష్ట్ర కాంగ్రెస్ శాసన సభాపక్షం నాయకుడు శ్రీ డి. పి. మిశ్రా నిన్నటి ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తూ, కాంగ్రెస్‌నుంచి చీలిపోయినవారు కొందరు, ఎస్. వి. డి. సభలో 18 మంది తన వైపు వున్నారని, కనుక తనకు మెజారిటీ మద్దతు కలదని పేర్కొన్నారు.

రాజమాత సింధియా నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాజీనామాను గవర్నర్ శ్రీ రెడ్డి ఆమోదించారని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేవరకు పదవిలో కొనసాగవలసిందిగా ఆయనను కోరారని చెప్పారు.

శ్రీ జి. ఎస్. సింగ్ తన రాజీనామావార్తను ప్రకటించడం, తన వారసునిగా రాజా నరేష్ చంద్రసింగ్ పేరును ప్రతిపాదించడం జరిగిన నిన్నటి ఎస్. వి. డి. సమావేశం కార్యక్రమాన్ని గురించి వివరించవలసిందిగా గవర్నర్ కోరారని శ్రీ సింగ్ ఆయనకు ఆసమాచారం అందజేశారని రాజమాత చెప్పారు.

రాజా నరేష్ చంద్ర ముఖ్యమంత్రి పదవిని ఎప్పుడూ నిరాకరించలేదని, దానికి ఆయన తన సమ్మతిని తెలపారని ఆమెఅన్నారు. గవర్నర్ నుంచి వర్తమానంకోసం నరేష్ చంద్ర ఎదురు చూస్తూ వుంటారన్నారు.

శాసనసభ వాయిదా

ఇది ఇలా వుండగా ప్రస్తుతం బడ్జెట్ సమావేశంలో వున్న మధ్యప్రదేశ్ శాసనసభ [illegible] వాయిదా పడింది. నేటి ఉదయం శాసన సభ సమావేశం కాగానే సభాపతి శ్రీ కాశీ ప్రసాద్ పాండే రేపు 11 గంటల వరకు సభ వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

సభ వాయిదా పడిన అనంతరం పత్రికా విలేఖరులు సభాపతిని కలుసుకొనగా, ముఖ్యమంత్రి రాజీనామాను గురించి గవర్నర్‌నుంచి తనకు ఇంతవరకు అధికార వర్తమానం అందలేదన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రధాన సచేతక్ తనకు ఈ విషయం చెప్పారని, తర్వాత ముఖ్యమంత్రి దానిని ధృవపరచారని ఆయన అన్నారు.

సభా కార్యక్రమాలు మామూలుగా సాగడానికి వీలుగా కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసేవరకు ప్రతిరోజు తాను సభను వాయిదా వేయవలసి వుంటుందని ఆయన చెప్పారు.

అయితే శాసన సభను వాయిదా వేయడానికి సభాపతి తీసుకున్న నిర్ణయం పట్ల శ్రీ గోవింద నారాయన్‌సింగ్ నేడు తన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గురించి తనకు తెలిసినంతవరకు న్యాయబద్ధంగా ఏర్పాటు అయినా ప్రభుత్వానికి, ఆపద్ధర్మ ప్రభుత్వానికి లేదా లేదని, రాజ్యాంగంలో ఆ పద్ధర్మ ప్రభుత్వాన్ని గురించిన

(మిగతా 3 వ పేజీలో)

సూపర్‌బజార్‌కు కేంద్రమంత్రి రులు

ఈ నెల 16, 17 తేదీలలో హైదరాబాద్‌కు అధికార్ల రాక

విజయవాడ, మార్చి 11: విజయవాడలో సూపర్ బజార్‌ను బందరు కార్మిక సహకార సంఘాల ఆవరణలో నిర్మించడానికి త్వరితగతిని ఏర్పాట్లు జరుగుతున్నాయి.

నిర్మితభాగదారులసహకారసంఘాలజాయింట్ రిజిస్ట్రారు శ్రీ ఆలీ అస్గర్ వాస్తుశాస్త్రజ్ఞుడు శ్రీ ఎస్. ఎస్. చౌతాలు నేడు ఆ ప్రదేశాన్ని సందర్శించి వి. పి. సి. స్టోర్సు కార్య నిర్వహణాధికారి శ్రీ కె. వి. కృష్ణమూర్తితోను, డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ సూర్యనారాయణతోను, స్టోర్సు మేనేజర్ శ్రీ కె. వెంగళనీడుతోను చర్చలు జరిపారు.

ఇక్కడ నిర్మించబడే సూపర్‌బజార్ అత్యంత ఆకర్షణీయంగా వుంటుందని వారు చెప్పారు.

ప్లానులు తయారవుతున్నాయని ఈ నెలాఖరులోగా సిద్ధమవుతాయని నాలుగు నెలల్లో ఇట్టిదాని నిర్మాణం పూర్తి అవుతుందని [illegible] మొదలైన గోళ్ళు సూపర్ బజార్‌ల ఏర్పాటుకు నిధులు కావాలని కేంద్రాన్ని అడిగారు. దానిపై భారత ప్రభుత్వం సీనియర్ అధికారి ఒకరు ఈ నెల 16, 17 తేదీలలో హైదరాబాద్‌వస్తున్నారు. అప్పుడు ఈ నిధుల సమస్య గురించి చర్చలు జరుగుతాయని తెలియ వచ్చింది. వరంగల్, విజయవాడ సూపర్‌బజార్‌ల నిర్మాణం ఏకకాలం పూర్తి అవుతుందనికూడా తెలిసింది

గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు

సిరిసిల్ల తాలూకాలో మొదట ఏర్పాటు: అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11: రాష్ట్రంలోని గ్రామాల విద్యుద్దీకరణకు సహకార సంఘాలు వేలకొద్దీ సహకారిక ప్రతిపాదన ఏదీ లేదని, అయితే అమెరికా యువజాపిన ఆర్థిక సహాయంతో కరీం నగర్ జిల్లాలోని సిరిసిల్ల తాలూకాలో గ్రామీణ విద్యుత్ సహకార సంఘం నెలకొల్పే పథకం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీ మాధవరావు ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లోను మరి కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణ విద్యుత్ సహకారసంస్థల నెలకొల్పడానికి గల సాధ్యాసాధ్యాలను అమెరికా బృందం పరిశీలించిందని ఆయన చెప్పారు. సిరిసిల్లలో ప్రయోగాత్మకంగా ఈ పథకం నెలకొల్పాలని ఆ బృందం సూచించింది.

సిరిసిల్ల తాలూకాలో ఈ పథకం నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, దానికి 2,90,95,750 రూపాయలు ఖర్చు కాగలవని సిరిసిల్ల తాలూకాలోని 173 గ్రామాలకు, 4,62,016 ఎకరాలకు దీనివల్ల ప్రయోజనం చేకూరగలదని ముఖ్యమంత్రి వివరించారు.

ఈ సహకార సంస్థలకు పెట్టుబడి విషయమై అమెరికా నిపుణుల బృందం దర్యాప్తు ను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికా సంఘం పరిశీలన జరుపుతున్నదని ఆయన చెప్పారు. గ్రామీణ విద్యుత్ సహకార సంస్థలకు సమానా నిబంధనలు కేంద్ర ప్రభుత్వంచే రూపొందించబడుతున్నాయి.

అమెరికా నిపుణుల బృందం యిప్పటి వరకు కార్యక్రమం మొదటి, రెండవ, మూడవ దశలను పూర్తి చేసిందని ముఖ్యమంత్రి చెప్పారు. నాలుగవదశ పై అమెరికా బృందం నివేదిక అందిన తర్వాత ఈ దశ అనగా నిర్మాణం, నిర్వహణల అమలుకు కేంద్ర ప్రభుత్వం చర్య గైకొనవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం నాలుగు, ఐదవ దశల నివేదికలు అంది వాటిని కేంద్ర ప్రభుత్వం పరిశీలించిన అనంతరం ఈ పథకం తుది రూపం తెలియవస్తుంది.

పంచాయతీ ఎన్నికలు

హైదరాబాద్, మార్చి 11: తెలంగాణా రాయలసీమ ప్రాంతాలలో పంచాయతి ఎన్నికలు ఒక సంవత్సరం వాయిదా వేయవలసిందని శ్రీ డి. వెంకటేశం నేడు రాష్ట్ర శాసన సభలో సావధాన తీర్మానంలో కోరారు.

పంచాయితీ రాజ్య శాఖా మంత్రి శ్రీ తోట రామస్వామి జవాబిస్తూ, ఎన్నికలు వాయిదా వేయడం జరగదని, నిర్ణయించిన ప్రకారం ఎన్నికలు జరుగ తాయని ఆయన స్పష్టం చేశారు.





వ్యక్తిగత విమర్శలకు పూనుకోరాదు

కాంగ్రెస్ సభ్యులకు ప్రధాని హెచ్చరిక: మొరార్జీపై చంద్రశేఖర్ వ్యాఖ్యలపట్లు విచారం

న్యూఢిల్లీ, మార్చి 11:

కాంగ్రెసు సభ్యులు ఒకరిపై ఒకరు వ్యక్తిగతంగా విమర్శించుకోరాదని, ముఖ్యంగా కేంద్ర మంత్రులపై బహిరంగ విమర్శలు చేయరాదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

బిర్లాసంస్థల వ్యవహారం పై నిన్న రాజ్యసభలో శ్రీ మొరార్జీపై చేసిన ఆరోపణలకు వివరం వ్యక్తపరచాలని శ్రీ చంద్రశేఖర్‌ను, ఆయన విత్రులను ఒప్పించడానికి తాను ప్రయత్నిస్తానని తన ప్రయత్నం విఫలమైతే ఈ విషయంలో వారి పై చర్య తీసుకునే స్వేచ్ఛ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గానికి వుంటుందని ఆమె చెప్పారు.

నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో శ్రీమతి గాంధి మాట్లాడుతూ, ఇంతకు పూర్వం వలెనే ప్రభుత్వ విధానాలకు సంబంధించిన సమస్యలపై వివరించే స్వేచ్ఛ సభ్యులకు వుంటుందనిపోలిమాంచారు.

శ్రీ మొరార్జీ పై, శ్రీ చంద్రశేఖర్ నిన్న రాజ్యసభలో చేసిన ప్రకటన అనుచితంగా వున్నదని ప్రధానమంత్రి అన్నారు.

మొరార్జీపై చంద్రశేఖర్ చేసిన కొన్ని వ్యాఖ్యలపై ప్రధానమంత్రి వ్యాఖ్యానిస్తూ, ఆ సభ్యుడు క్షమార్పణ చెప్పేటట్టు ఒప్పించడానికి తాను ప్రయత్నించగలనని, అలా జరగనిచో కార్యవర్గం ఆయనపై తన ఇష్టం వచ్చినవర్య తీసుకొనవచ్చునని అన్నారు.

బిర్లా వ్యవహారాలలో ప్రభుత్వం తీసుకున్న చర్యపట్ల ప్రజలు సంతృప్తి చెందనట్టు కనపడుతున్నదని శ్రీమతిగాంధి అన్నట్టు తెలుస్తున్నది. అంటే దీనిఅర్థం దర్యాప్తు అక్కరలేదన్న మంత్రివర్గం నిర్ణయాన్ని ప్రభుత్వం తిరగదోడుతోందా? అని కొందరు సభ్యులు ప్రశ్నించగా, వాస్తవ విషయాన్ని మాత్రమే తాను చెబుతున్నానని ఆమె అన్నారు. ప్రభుత్వం అంతకంటే ఎక్కువ చేయవచ్చు, చేయలేకపోవచ్చునని, కాని ప్రజలచే ఎన్నుకొనబడినవారు, ఏ సమస్యపైనైనా ప్రజల అభిప్రాయాలను విన్నరించ వీలులేదని ఆమె చెప్పారు.

బిర్లాల వ్యవహారంలో ప్రజాభిప్రాయాన్ని గురించి మాత్రమే ప్రధానమంత్రి ప్రస్తావించారని, ఆహారమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ స్పష్టం చేశారు.

పార్టీ ఐక్యతను కాపాడాలని. అగ్రనాయకుల మధ్య విభేదాలున్నప్పుడు పదంతులకు తావు నీయ రాదని శ్రీమతిగాంధి కోరారు.

అంతకుముందు ఉప ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ మాట్లాడుతూ, తనను అప్రతిష్ఠపాలు చేసేందుకు శ్రీ చంద్రశేఖర్ కావాలని చేసిన ప్రయత్నంగా కనపడుతున్నదని

(మిగతా 3 వ పేజీలో)

పరిపాలకుడు క్రిమినల్ లాయర్

హైదరాబాద్, మార్చి 11: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి క్రిమినల్ లాయర్‌కనుక రాష్ట్ర పరిపాలనా వ్యవహారాలలో క్రిమినల్ లాయర్ దృక్పథంతో వ్యవహరించకూడదని అని మాజీ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌పై చర్చలో పాల్గొని, తెలంగాణ అల్లర్ల గురించి వ్యాఖ్యానిస్తూ అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం ఉద్యోగాలకు అనర్హత కాదు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుతీర్పు

హైదరాబాద్, మార్చి 11: కమ్యూనిస్టు పార్టీని నిషేధించనంతవరకు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు కావడంవల్ల ఉద్యోగానికి అనరుడుకాడని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు తీర్పు చెప్పింది.

కర్నూలు జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయుడు వై. జమ్మన్న దాఖలు చేసిన రిట్‌పిటిషన్‌లో తీర్పునివ్వడం పై విధంగా పేర్కొన్నారు. కమ్యూనిస్టుపార్టీ సభ్యుడని, జిల్లాకౌన్సిలు సమావేశానికి హాజరయినాడని ఆ ఉపాధ్యాయుని తొలగించడం జరిగింది.

ఉపాధ్యాయుని రిట్ దరఖాస్తును హైకోర్టు అనుమతించింది. కమ్యూనిస్టుపార్టీ చట్టవిరుద్ధమైన సంస్థకాదని, దానిని చట్టవిరుద్ధమైన సంస్థగా ప్రకటించేవరకు జాతివ్యతిరేక సంఘవిద్రోహ కార్యకలాపాలలో అది పాల్గొంటున్నదని చెప్పలేమని హైకోర్టువారు పేర్కొన్నారు.

విద్రోహ కార్యకలాపాలలో పాల్గొంటున్న ఏ వ్యక్తిపైనైనా చర్యతీసుకొనవచ్చు. చట్టవిరుద్ధమైనది అని ప్రకటించనిపార్టీ, అందలి యావత్తు సభ్యులు అందరు విద్రోహ కార్యకలాపాలు జరుపుతున్నట్టుకాదు. అందువల్ల కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం కలిగివుండడం విద్రోహ కార్యకలాపాలు చేస్తున్నట్టు కాదని కోర్టువారు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టుపార్టీని నిషేధించడం జరుగలేదు. (యు. ఎన్. ఐ)

శాసనసభ సభ్యత్వానికి శ్రీ నాగిరెడ్డి రాజీనామా

ప్రభుత్వంపై విప్లవం ఒక్కటే తరుణోపాయమని ప్రకటన

'ఆంధ్రపత్రిక' (ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 11.

మాజీ గవర్నర్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి 16 సంవత్సరాలుగా పార్లమెంటు శాసనసభలలో ఉండడంవలన ప్రజాసమస్యల పరిష్కారానికి ఇది పరిష్కార మార్గం కాదని తమకు జ్ఞానోదయమైందని, ప్రభుత్వంపై విప్లవం లేవదీయడం ఒక్కటే తరుణోపాయం అనేదృష్టితో ఇప్పుడి శాసనసభ సభ్యత్వానికి రాజీనామా యిస్తున్నామని చెప్పారు.

ఇన్నాళ్లుగా తమకు సహకరించిన వారందరికి తమ ధన్యవాదాలు తెలుపుతున్నామని, ఇంతకాలం తమ ఎడ చూపిన ఆప్యాయతనే ఇక ముందు కూడా వారు చూపగలరనే ఆశతో తాము శాసన సభరంగంనుంచి విరమిస్తున్నామని బడ్జెట్‌పై జరిగిన చర్చలో మాట్లాడుతూ శ్రీ టి. నాగిరెడ్డి తెలియజేశారు.

ఈ నిర్ణయం పునరాలోచించవలసిందని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కోరారు.

అధ్యక్షస్థానంలో ఉన్న ఉప సభాపతి శ్రీ వాసు దేవ కృష్ణాజీ వాడ్కూడా శ్రీ వావిలాల అభిప్రాయంతో ఏకీభవించి ఇంతవరకు శ్రీ నాగిరెడ్డి యిచ్చిన సహకారానికి కృతజ్ఞత తెలిపారు.

కాని శ్రీ నాగిరెడ్డి తమ ప్రసంగం ఆయిపోవడంతోటే కాగితాలు పుచ్చుకుని సభ నుంచి నిష్క్రమించారు. తరువాత పత్రికల వారితో మాట్లాడుతూ శాసన సభ ద్వారా ప్రజా స్వామ్య పద్ధతులతో పనిచేసినందువలన లాభం ఏమీలేదని, విప్లవ మార్గమే దానికి శరణ్యమని శ్రీ నాగిరెడ్డి అన్నారు.

శ్రీ నాగిరెడ్డి శాసన సభలో మాట్లాడుతూ దేశంలో అత్యంత క్లిష్టమైన పరిస్థితి ఏర్పడిందని ఇది పోను పోను పెరగడమే గాని తగ్గేమార్గంలేదని కేంద్ర ప్రభుత్వం అవలంబించే విధానాలు చూస్తే ఇది దేశీయ ప్రభుత్వమూ లేక విదేశీయ ప్రభుత్వమా అని అనిపించక తప్పదనిఅన్నారు. వచ్చేఆదాయంలో 20 శాతం అప్పులు చెల్లించడానికే పోతున్నదని, రూ. 1586 కోట్లు బుణం ఉందని ఆయన అన్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే డబ్బు ఖర్చు అవుతుంటే ఇక ప్రజలకు పనులు చేయడానికి కేంద్రం ఖర్చు డబ్బు ఎంత? రాష్ట్రం ఖర్చు చేసేది ఎంత? అని అడిగారు.

తమకు కొండంత ఆవతలనుంచిభావాలు వస్తున్నాయని భారతదేశీయాంగ మంత్రి అన్నారని, తమకు భావాలు మాత్రమే వస్తే ప్రభుత్వానికి విదేశాలనుంచి ఆజ్ఞలే వస్తున్నాయని కొన్ని పరిశ్రమల స్థాపనలో విదేశాలకు యిచ్చిన షరతులు చూస్తుంటే విదేశ ప్రభుత్వం ఉన్న కాలంలోనైనా ఇప్పుడే సామ్రాజ్యవాదులు దేశాన్ని హెచ్చుగా కొల్లగొడుతున్నారని, గ్రహ్యం కాలదని అన్నారు. ప్రభుత్వం పేదవారికి వ్యతిరేకంగా భూస్వాములకు అనుకూలంగా రాజ్యాన్ని నిర్వహిస్తున్నదని, పోలీసు అత్యాచారాలను అరికట్టలేకున్నదని అందువల్లనే శ్రీకాకుళంలో ప్రజా ఉద్యమం ప్రారంభమైందని, రైతులు, కూలీలు, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వానికి ఎదురు తిరుగుతున్నారని. ఒక విధమైన నిరుత్సాహం నిస్పృహ ఏర్పడిందని, తాము ఈ విషయాన్ని తీవ్రంగా ఆలోచించామని చెప్పారు

ఈ ఆర్థిక దుస్థితినుంచి దేశాన్ని తప్పించాలంటే ప్రభుత్వాన్ని ప్రతిఘటించడానికి ప్రజలను మేల్కొల్పడమే మార్గమని, అన

(మిగతా 4వ కాలంలో)

వైద్య విద్యార్థులపై పోలీసు లాఠీఛార్జి

శాసనసభ ముందు సంఘటన: నల్గురి అరెస్టు: కొందరికి గాయాలు

హైదరాబాద్, మార్చి 11:

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ముందు నిరాహారదీక్ష చేస్తున్న హౌస్ సర్జన్లను అభినందించడానికి అనంఖ్యాకంగా వచ్చిన వైద్యకళాశాల విద్యార్థులపై పోలీసులు నేడు లాఠీఛార్జి జరిపి వారిని చెదరగొట్టారు.

నల్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. కొందరికి రక్తం కారేట్టు దెబ్బలు తగిలాయి.

నలుగురుకంటే ఎక్కువమందికలసి తిరగరాదని, ఆయుధాలను చేతబట్టుకొనిపోరాదని శాసన సభముందు నిషేధాజ్ఞలు అమలులో వున్నాయి. తమ నెలసరి స్టైపెండును 150 రూపాయలనుంచి 250 రూపాయలకు పెంచాలని కోరుతూ హౌస్ సర్జన్లు నిన్నటినుంచి శాసన సభ ముందు జట్లు వారీ నిరాహార దీక్షలు చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని బోధనా ఆసుపత్రులలోని 1000 మంది హౌస్ సర్జన్లు ఫిబ్రవరి 28నుంచి సమ్మె చేస్తున్నారు. (యు. ఎన్. ఐ.)

8వ కాలం తరువాయి

కునా మని, అందువల్లనే శాసన సభనుంచి విరమించదలచామని శ్రీ నాగిరెడ్డి చెప్పారు.

శాసన సభ వెలుపల పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ దేశం విప్లవానికి సిద్ధంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీఆనవు మర్జతవల్ల విప్లవం రాలేదని శ్రీకాకుళం నక్సల్బరీలలో సాయుధ పోరాటం ప్రారంభమైందని, ప్రజాస్వామ్య పద్ధతి ప్రయోజనంలేదని, కార్యక్రమం నడుస్తూ ఉంటే శీఘ్రగాయుతంగా అదే తయారు. కాగలదని అనారు.

బీహార్ శాసనసభలో మిశ్రమ మంత్రివర్గానికి తొలి విజయం

సభాపతిగా కాంగ్రెస్ అభ్యర్థి మండల్ ఎన్నిక

పాట్నా, మార్చి 11: బీహార్ శాసనసభ సభాపతిగా శ్రీ రామ్‌నారాయణ మండల్(కాం) నేడు ఎన్నికైనారు. శ్రీ నారాయణ్‌మండల్‌కు 155, ఐక్య ప్రతిపక్షం అభ్యర్థి శ్రీ ధనిక్‌లాల్‌మండల్ (ఎస్.ఎస్.పి)కి 149 వోట్లు వచ్చాయి.

శాసనసభలో కాంగ్రెస్ బలానికి జరిగిన పరీక్షలో ఇది కాంగ్రెస్ పార్టీ ప్రథమ విజయం.

బి. కె. డి. సభ్యులు ఆరుగురు కూడా ప్రతిపక్షాలతో వోటు చేశారు. నిన్న ప్రతిపక్షంలో కూర్చున్న హాకు జార్ఖండ్‌పార్టీ సభ్యులు ఏడుగురు నేడు వోటింగ్‌లో పాల్గొనలేదు.

కొత్తసభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం ముఖ్యమంత్రి శ్రీ పరిపాల్‌సింగ్ శ్రీ మండల్ పేరును సభాపతి పదవికి ప్రతిపాదించారు. శ్రీ జగదేవ్ ప్రసాద్ బలపరిచారు. శ్రీ ధనిక్‌లాల్ మండల్ పేరును శ్రీ కర్పూరి ఠాకూర్ (ఎస్. ఎస్. పి) ప్రతిపాదించారు. శ్రీ రామ అవధేష్‌సింగ్ బలపరిచారు.

భారతి

మార్చి 1969

పద్యాలు

చైత్ర చిత్రము	—శ్రీ మిరియాల రామకృష్ణ
నళిని	—శ్రీ భట్టి పోలు కృష్ణమూర్తి
ఎఱుక నిందని కవ్య	—శ్రీ డి. వెంకటసుబ్బారెడ్డి

కథలు

అవతలి వైపు	—డా॥ అక్కిరాజు రమాకాంతరావు
సన్నాటా	—శ్రీమతి ఐ.వి.ఎస్. అచ్యుతవల్లి

వ్యాసాలు

బొల్లేపల్లి శాసనములు	—శ్రీ బి. ఎస్ శాస్త్రి
వ్యాపారార్థక నామీకరణ	—శ్రీ చేకూరి రామారావు
కాళిదాస కళామందిరము	—శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి
డామ్ మొరేస్	—శ్రీ ఎస్. వెంకటనారాయణ
పానుగంటివారి రాధాకృష్ణ	—శ్రీ ఎస్. గంగప్ప

గ్రంథ విమర్శలు

కళాపూర్ణోదయం భాగవతపాఠ పరిశోధనము	—శ్రీ నోరి నరసింహశాస్త్రి
సాహితి	—శ్రీ మేంద్ర
నవశోకలు	
మార్క్సిస్టు రాజకీయ ఆర్థిక శాస్త్ర మూలసూత్రాలు	— బి. ఆర్.
అనురగణం	
గరికపోచలు	} డి. ఆర్.
చీకటి కడుపున కాంతి	
విన్నపీ - తన్నపి	— రవి

ఏజెంట్లు కావలెను

వెలకు రు. 500 పిదగా లేక ఆకర్షణీయమైన కమిషన్ పైనగాని అర్టికిల్సు, వీరలు, టరిలిన్ షర్టు పాంట్ గుడ్డలు, స్టీయిన్ లెస్ స్టీలుపాత్రలు వగైరాలకు ఆర్డర్లు సంపాదించుటకు ఇండియా అంతటా ఏజంట్లు కావలెను. మా ఉచిత సరఫరా కాపీలకు, పూర్తి వివరములకు శాంపిల్సుకు వ్రాయండి.
Arvind Agencies (A. P. M. 44)
P. O. Box 1408 Delhi—6.

ఇప్పుడు రు 5/—వంతునవాయిదాలపై మీ యింటివద్ద నేపొందండి;
AIR MASTER

ట్రాన్సిస్టర్ ఆల్‌వర్ల్డ్ 3 బ్యాండ్స్, 8 ట్రాన్సిస్టర్లు గ్యారంటీ కలవి. నైటిలాంప్ అమర్చబడినది. వేజీ మీ ఆర్డరును ఇంగ్లీషులో వ్రాయండి.
PHILCO INDIA
Post Box No. 1420 Delhi.

ఉద్యోగాలు కావలెను

18—35 వయస్సు మెట్రిక్‌తోవున్నారు రు. 120 పి.యు.సి. వారు రు. 140 ఆపైవారు రు. 160. పై బొంబాయి, అనకాపల్లి, రాజమండ్రి, బందరు, వీరాల, గూడూరు, జడ్చెర్ల, సుంకరి ఇంకా కొన్ని చోట్ల ఏజంట్లుగా కావాలి. దరఖాస్తుతో అడ్రస్ వ్రాసిన 20 పైసల కవర్ "వాణిజ్యప్రభ" గుంటూరు-1 కు 29—3—69లోగా పోస్టుతోపంపి పేరాలు (వ్యయాంగాయువరు) పొంది 10—4—69న లోగా సంపాదించుకోవలెను.

వెల్లూరు జిల్లా, కావలి బ్రాంచులోని విశ్వనాథరావుపేట గ్రామ పంచాయతీ పాడ్డులో తిరునగరి మార్కెట్టులో 1969—70 సంవత్సరం పశువులు వసూలుచేయు హక్కును తే 20—3—1969 ది సాయంకాలం 4 గంటలకు గ్రామ పంచాయతి ఆఫీసులో వేలము చేయబడును. వదరు వేలం పాటలో పాల్గొనదలచువారు పాటకు ముందుగా పంచాయతీకి డిపాజిట్టు రూ 50/— (ఏబది రూపాయలు) చెల్లించవలెను.

మిగతా వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

(సం) యస్. రామకృష్ణారెడ్డి
మ్యాజిస్ట్రేట్ ఆఫీసర్, విశ్వనాథరావుపేట గ్రామ పంచాయతి, వెల్లూరు జిల్లా.
7—3—69 || క్లిటసంట (P.O.)

తోగోలు గ్రామ పంచాయతీ
వెల్లూరు జిల్లా
— వేలము ప్రకటన

తోగోలు గ్రామ పంచాయతీకి సంబంధించిన తిరునగరి మార్కెట్టులో 1969-70 సంవత్సరం పశువులు వసూలుచేసుకొనే హక్కును తే 17—3—69 ది సోమవారము సాయంత్రం 3 గంటలకు గ్రామ పంచాయతీ ఆఫీసులో సర్పంచ్ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని, వారి అధికారము పొందిన వారిచేగాని బహిరంగముగా వేలం చేయబడును. వదరు పాటలో పాల్గొనదలచిన వారు పంచాయతీ నిర్ణయించిన షరతులకు లోబడి పరిదిలో డిపాజిట్టు చెల్లించి పాల్గొనగలరు.

1. తోగోలు గ్రామ పంచాయతి దినసరి మార్కెట్టులో 1969 70 సంవత్సరం పశువులు వసూలు చేయు హక్కు పాటకు కుదుర్చుటకు డిపాజిట్టు రూ. 50/—(ఏబది రూపాయలు)

పై తెలిపిన వేలమునకు సంబంధించిన మిగతా వివరములు పంచాయతి ఆఫీసు పని వేళలు వేలయందు తెలిసికొనవచ్చును.

(సం) పి. యానాదినాయుడు
సర్పంచ్ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
తోగోలు. 3.3.69 (ఇన్ చార్జి)

మైసూరు ప్రభుత్వం
స్టోర్సు కొనుగోలు శాఖ
నోటీసు
ఎక్స్‌టెండర్ నెం: P 9/368
మార్చి 1969.

టెండర్ – 167 WB – 5 టన్నుల పెట్రోల్ టాంక్ ఒకటి సప్లయి కి 14—3—1969 తేది సా॥ 4 గంటల వరకు, సీల్డు టెండర్లు డైరెక్టర్, స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంటు వారికి అందుకొనబడును.

టెండర్లు పెట్టదలచినవారు దర ఖాస్తు చేసి, డైరెక్టర్, స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంటు వారి నుండి, టెండర్ డాక్యుమెంటుకు అవసరమైన టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు దరఖాస్తుతో రూ. ఖరీదుగా 8 రు. (ఎనిమిది రూపాయలు మాత్రము) పంపవలెను. ఈ డబ్బు టెండరు ఫారముల సెట్టు ఒకటికి నిర్ణయించ బడిన ఖరీదు. అది తిరుగు జమరాదు. టెండరు ఫారములు తేది 12—3—1969 మరి 2 గంటల వరకు విక్రయించ బడును.

టెక్కులు, పోస్టేజి స్టాంపులు టెండరు ఫారము ఖరీదు క్రింద అంగీకరించబడవు. మరియు ఫారములు వి. పి. పి. గా పంపబడవు.

ఎ. వి. సుద్దప్ప,
పర్ డైరెక్టర్.
స్టోర్సు పర్చేస్ డిపార్టుమెంటు.
బెంగుళూరు—1.

మైసూరు ప్రభుత్వం
స్టోర్సు కొనుగోలు శాఖ
నోటీసు
ఎక్స్‌టెండర్ నెం: P 9/368
మార్చి 1969.

టెండర్ – 167 WB – 5 టన్నుల పెట్రోల్ టాంక్ ఒకటి సప్లయి కి 14—3—1969 తేది సా॥ 4 గంటల వరకు, సీల్డు టెండర్లు డైరెక్టర్, స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంటు వారికి అందుకొనబడును.

టెండర్లు పెట్టదలచినవారు దరఖాస్తు చేసి, డైరెక్టర్, స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంటు వారి నుండి, టెండర్ డాక్యుమెంటుకు అవసరమైన టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు దరఖాస్తుతో రూ. ఖరీదుగా 8 రు. (ఎనిమిది రూపాయలు మాత్రము) పంపవలెను. ఈ డబ్బు టెండరు ఫారముల సెట్టు ఒకటికి నిర్ణయించ బడిన ఖరీదు. అది తిరుగు జమరాదు. టెండరు ఫారములు తేది 12—3—1969 మరి 2 గంటల వరకు విక్రయించ బడును.

టెక్కులు, పోస్టేజి స్టాంపులు టెండరు ఫారము ఖరీదు క్రింద అంగీకరించ బడవు. మరియు ఫారములు వి. పి. పి. గా పంపబడవు.

ఎ. వి. సుద్దప్ప,
పర్ డైరెక్టర్.
స్టోర్సు పర్చేస్ డిపార్టుమెంటు.
బెంగుళూరు—1.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక సచిత్ర వారపత్రిక పరిచయం చేయబడి భారతదేశం వారి స్వంత బ్రాంచ్ పై క్రింద యింటి వద్దనే న్యూస్ వెండర్ కావలెను.

ఊరు	జిల్లా
ఉదయగిరి	నెల్లూరు
కడపకుదురు	గుంటూరు
పీరంగిపురం	,,
కోటపూడి	విశాఖపట్నం

మేనేజరు. ఆంధ్రపత్రిక

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్
ప్రపంచ ప్రఖ్యాత 'నేషనల్ డీలక్స్' 3 బ్యాండ్ ఆల్ వర్ల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలకు రు. 10 వంతున చెల్లించి పొందవచ్చును. వేజీ వ్రాయండి.

MUSIC & SOUND (APM-10)
P. O. Box 1576, Delhi—6.

ట్రాన్సిస్టర్‌ను నెలకు రు. 10/— ల వాయిదాలమీద పొందండి

(పంచ్ బ్యాండ్ మ్యాజిక్ బటన్ ఆల్ వర్ల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ రేడియో) ఆల్ వర్ల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ రేడియో, ఇయర్ ఫోన్ సహితం, ఇంపోర్టెడ్ ఆడియో సర్కిట్, ఇంపోర్టెడ్ ఎలక్ట్రానిక్ పార్టులు, ఇండియన్ ఎలక్ట్రానిక్ పార్టులు, ఇండియన్ కాబినెట్ తో, ఇండియన్ బ్యాటరీ తో, ఇండియన్ ఇయర్ ఫోన్ తో, ఇండియన్ ఇన్‌స్ట్రక్షన్ బుక్ తో, ఇండియన్ గ్యారంటీ కార్డు తో, ఇండియన్ ఇన్‌వాయిస్ తో, ఇండియన్ ఎక్స్‌పోర్ట్ పాలసీ తో, ఇండియన్ కస్టమ్ క్లియరెన్స్ తో, ఇండియన్ ఎక్సైజ్ క్లియరెన్స్ తో, ఇండియన్ ఇన్‌కమ్ టాక్స్ క్లియరెన్స

హౌస్ సర్జన్ల సమ్మె గౌరవప్రదం కాదు

మంత్రి అన్సారి ప్రకటన: సానుభూతితో వారి కోర్కెలు పరిశీలిస్తామని హామీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 11.

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో హౌస్ సర్జన్ల పరిస్థితి మెరుగుగానే వున్నదని, వారు సమ్మెలు చేయడం గౌరవంకాదని, ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారి ఈ రోజు శాసనసభలో చెప్పారు.

హౌస్ సర్జన్ల సమ్మె విషయమై 12 మంది సభ్యులు తెచ్చిన సావధాన తీర్మానానికి బదులు చెబుతూ, ఈ సమ్మెవల్ల రోగులకెవరికీ నష్టం కలగడం లేదని, అసుపత్రులు మామూలుగానే నిర్వహింపబడుతున్నాయని ఆయన అన్నారు.

ప్రతి వైద్య పట్టభద్రుడు ఏడిగా ఒక సంవత్సరంబాటు హౌస్‌సర్జన్‌గా పనిచేయు పలసి వున్నదని, వారికిచ్చేఉపకార వేతనంవంటి సౌకర్యాలు కేవలం ఒక ప్రత్యేక సానుభూతి దృష్టితో యిస్తున్న కన్సెషన్లు మాత్రమే అని స్పష్టం చేశారు.

ఈ రోజులలో వారికి యిచ్చే 150 రూపాయలు నిర్వహించే విధుల గౌరవానికిగాని ప్రస్తుత జీవనపరిస్థితులకుగాని తగినట్లుగా లేవని, అందువల వారు కోరుతున్న 250 రూపాయలు న్యాయమైన కోరికే కాబట్టి, మానవతాదృష్టితో వారి కోరికను సానుభూతితో పరిశీలించాలని సభ్యులు కోరారు.

సానుభూతితో పరిశీలించగలము అని మంత్రి సమాధానం చెప్పారు.

ఈ సమ్మె సందర్భంలో ఈరోజు ఉదయం పోలీసులు దవుర న్యాలు, అత్యాచారాలు జరిపారని సభ్యులు సభాధ్యక్షుని దృష్టికి తెచ్చారు. ఈ విషయమై వివరణ చేయాలని దోషులైన అధికారులపై క్రమశిక్షణాచర్య తీసుకోవాలని వారు కోరారు.

కొందరికి తలమీద బలమైన గాయాలు తగిలాయని, నెత్తురు జలజల కారుతూ వున్నదని, తమకు యిప్పుడే వార్త అందిందని శ్రీ రత్నసభాపతి అన్నారు. ఈ విషయాన్ని గురించి వెంటనే వివరణ చేయించాలని ఆయన కోరారు.

వివరణ చేయిస్తామని మంత్రి సమాధానమిచ్చారు.

శాసనసభాభవనం ఆవరణలో అత్యధిక పోలీసుదళాలు వున్నాయని చెబుతూ, సభాపతి అనుమతితోనే వారు వచ్చారా ? ఇప్పుడేమి అంత ప్రమాదం వచ్చింది ? అరాజక పరిస్థితి ఏర్పడిందా ? సభ్యులకు తెలియకుండా ? అని శ్రీ పగడ కోటయ్య ప్రశ్నించారు.

అధ్యక్షస్థానంలో వున్న శ్రీ వాసుదేవ కృష్ణాజీ నాయక్ సభాపతిని అడిగి తెలుసుకొని సమాధానమిస్తామన్నారు.

మంత్రి శ్రీ వి. బి. రాజు సభలోనే వున్నారు కదా ? వారికి ఏమైనా తెలుసునేమో చెప్పకూడదా ? అని శ్రీ నాగిరెడ్డి ప్రశ్నించారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ చర్చ ప్రారంభం చేసి, హౌస్‌సర్జన్ల కష్టాలను వివరించారు. విద్యావంతులైన వైద్యులను ఈవిధంగా బజారులోకి రప్పించడం, వారిమీద దమర్జన్య కాండ నాగరిక ప్రభుత్వ లక్షణం కాదన్నారు.

ఉస్మానియా ఆసుపత్రిలో ముగ్గురు రోగులు చనిపోయారని విశదం చేశారు.

శ్రీయుతులు ఎస్. రాఘవరెడ్డి, ఆర్. మహానంద, కె.బుచ్చిరాయుడు, పూలసుబ్బయ్య ప్రసంగించిన తర్వాత శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ, ఈ సమ్మెలో ఆంధ్ర, తెలంగాణా అనే భేదభావం లేకుండా హౌస్ సర్జన్లు అందరూ సమ్మె చేస్తున్నారనీ, వారు నిర్వహించే విధులు అతిప్రధానమైనవనీ అన్నారు.

వారంతా సాంకేతికవిద్య నార్జించినవారనీ అందువల్ల వారి కోరికలను ప్రత్యేకశ్రద్ధతో పరిశీలించి పరిష్కరించాలని ఆయన కోరారు.

శ్రీ పి. వి. కె. రావు ప్రసంగిస్తూ, ఆరోగ్యశాఖామంత్రి హౌస్ సర్జన్లను కలుసుకొని సంప్రదించి వెంటనే వారి కోర్కెలను పరిష్కరించాలని సూచించారు.

శ్రీమతి గాడ్‌ఫ్రే ప్రసంగిస్తూ, కనీసం 2 వందల రూపాయలైనా యివ్వాలని సూచించారు.

———:o:———

ముగ్గురు ఆంధ్రులకు అవార్డులు

న్యూఢిల్లీ, మార్చి 11: 1968–69 సంవత్సరంలో రెండవ అవార్డుకుగాను విశ్వవిద్యాలయ విరాళాల సంఘంవారు 17 మంది అధ్యాపకులను ఎన్నిక చేశారు. పదవీ విరమణ చేసిన అధ్యాపకుల సేవలు వినియోగించుకోవడానికి సంబంధించిన పథకంఖాది గౌరవభృతిగా నెలకు ఆరువేల రూపాయలు, అవాంతర ఖర్చుల గ్రాంటుగా వేయి రూపాయలు యిస్తారు.

ఎస్ రామకృష్ణశాస్త్రి: ఆంధ్ర విశ్వవిద్యాలయం.

డాక్టర్: కె. నాగభూషణం ఆంధ్ర విశ్వవిద్యాలయం. ప్రభుతులు ఎన్నిక కాబడినారు.

———o———

టి. ఎస్. ఎల్. సి. హాల్ టిక్కెట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11: 1969 మార్చి–ఏప్రిల్‌లో జరిగే టి. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల హాల్ టిక్కెట్లు ఆయా శిక్షణా స్కూళ్ల అధిపతులకు పంపడం జరిగిందని, అభ్యర్థులు వారిని కలుసుకుని వాటిని తీసుకొనవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

అసెంబ్లీ ఆవరణలో పోలీసు దళం

కారణాలు చెప్పాలని సభ్యుల ప్రశ్నలు

హైదరాబాద్, మార్చి 11: శాసన సభ ఆవరణలో ప్రత్యేక సాయుధ పోలీసు దళాన్ని వుంచడంపై కాంగ్రెసు సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయం తర్వాత సభవారి దృష్టికి తెచ్చారు.

సాయుధ పోలీసులను శాసన సభ ఆవరణలోకి ఎందుకు అనుమతించారని, రాష్ట్ర రాజధానిలోను, శాసన సభలోను ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ఇక పల్లెలలో పరిస్థితి ఏవిధంగా వుంటుందో తాను అర్థంచేసుకోగలనన్న విషయాన్ని ప్రధాన మంత్రి దృష్టికి తెస్తున్నానని ఆయన అన్నారు.

పార్టీలో ప్రముఖులైనవారిపై నేడు దాడులు జరుగుతున్నాయని, పరిస్థితి ఏవిధంగా వుంటుందో పిల్లాన్ని పెక్కుమంది సభ్యులు మోరార్జీ దేశాయ్‌గారు, ప్రభుత్వంలోని ముఖ్యులైనా పాలకులు నిరాటంకంగా ప్రచారంపట్ల ఏవిధం వ్యక్తం చేశారు.

పార్టీలో అల్పులు చేస్తున్న సభ్యులను అవిధంగా చేయకుండా నివారించడంలో నాయకత్వం విఫలం చెందినట్టు వారు ఆరోపించారు.

రెండు రోజుల చర్చను శ్రీమతిగాంధి ముగిస్తూ, ప్రభుత్వ విధానాలపై విమర్శ చేసేటప్పుడు వ్యక్తిగత విమర్శకు పూనుకొనరాదని సభ్యులను గట్టిగా హెచ్చరించారు.

దిల్లీలోనున్న ఇదివరకు ఉర్దూ సంఘం నిర్వాహకులు చేయాల్సిన ప్రతిపత్రాలను సమర్పించవలసిన కార్యవర్గం నిర్మాణం సభ్యులకు తెలియకుండేది. ఒక సభ్యుడు సూచన ఈ సమాచారం వ్యక్తిగతంగా చేశాడు. కొందరు వోటింగ్‌లో పాల్గొనలేదు. మిగతావారు సమర్థన ఆదేశం పాటించారు. సమర్థన ఆదేశాన్ని సభ్యుడు ఉల్లంఘించినట్లయితే ఏమిచర్య తీసుకోవాలో నిర్ణయించే నిబంధనలు యాంత్రాంగం లేక పోవడంవల్ల, శ్రీమతిగాంధి ఆందోళన వ్యక్తం చేశారు.

———:o:———

న్యూఢిల్లీ, మార్చి 11: కేంద్రమంత్రిమండలి, వివిధశాఖల కార్యక్రమాలను ప్రాధాన్యం ఇవ్వడంకు వున్నందున వుద్యోగస్థులకు సభకాన్ని కేంద్రప్రభుత్వం ఇతరులో ప్రారంభించబడుతుంది. నేడు లోక్‌సభలో శ్రీ పి. పర్వాతమ్ (ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి) ఇదివరకు మంత్రి ఇచ్చిన సమాధానాలు సమర్థించుకున్నారు.

ప్రధాని హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

అన్నారు. ఆయన శ్రీమతిగాంధివైపు తిరిగి, నేను నిజాయితీలేని వాడనని ఆయన అలోచిస్తూ, నేను ఉపప్రధానమంత్రి పదవిలో వుండేటప్పుడే, నేను నీకు తెలుసునని, మరెవరికన్నా నాని గౌరవం చూపిస్తుంటారు. నన్ను నేనే నిందించుకోవలసి వస్తుంది అని అన్నారు.

పార్టీలో ప్రముఖులపైన్యాలపై నేడు దాడులు జరుగుతున్నాయని, పరిస్థితి ఏవిధంగా వుంటుందో పిల్లాన్ని పెక్కుమంది సభ్యులు మొరార్జీ దేశాయ్‌గారు, ప్రభుత్వంలోని ముఖ్యులైనా పాలకులు నిరాటంకంగా ప్రచారంపట్ల ఏవిధం వ్యక్తం చేశారు.

పార్టీలో అల్పులు చేస్తున్న సభ్యులను అవిధంగా చేయకుండా నివారించడంలో నాయకత్వం విఫలం చెందినట్టు వారు ఆరోపించారు.

రెండు రోజుల చర్చను శ్రీమతిగాంధి ముగిస్తూ, ప్రభుత్వ విధానాలపై విమర్శ చేసేటప్పుడు వ్యక్తిగత విమర్శకు పూనుకొనరాదని సభ్యులను గట్టిగా హెచ్చరించారు.

దిల్లీలోనున్న ఇదివరకు ఉర్దూ సంఘం నిర్వాహకులు చేయాల్సిన ప్రతిపత్రాలను సమర్పించవలసిన కార్యవర్గం నిర్మాణం సభ్యులకు తెలియకుండేది. ఒక సభ్యుడు సూచన ఈ సమాచారం వ్యక్తిగతంగా చేశాడు. కొందరు వోటింగ్‌లో పాల్గొనలేదు. మిగతావారు సమర్థన ఆదేశం పాటించారు. సమర్థన ఆదేశాన్ని సభ్యుడు ఉల్లంఘించినట్లయితే ఏమిచర్య తీసుకోవాలో నిర్ణయించే నిబంధనలు యాంత్రాంగం లేక పోవడంవల్ల, శ్రీమతిగాంధి ఆందోళన వ్యక్తం చేశారు.

———:o:———

న్యూఢిల్లీ, మార్చి 11: కేంద్రమంత్రిమండలి, వివిధశాఖల కార్యక్రమాలను ప్రాధాన్యం ఇవ్వడంకు వున్నందున వుద్యోగస్థులకు సభకాన్ని కేంద్రప్రభుత్వం ఇతరులో ప్రారంభించబడుతుంది. నేడు లోక్‌సభలో శ్రీ పి. పర్వాతమ్ (ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి) ఇదివరకు మంత్రి ఇచ్చిన సమాధానాలు సమర్థించుకున్నారు.

పురపాలక సంఘాల కార్యనిర్వహణ మండలులు

పని తీరుపై శాసనసభలో సభ్యుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 11:

పురపాలక సంఘాలలో కార్యనిర్వహణ మండలులు పని చేస్తున్న తీరును రాష్ట్ర శాసనసభలో ఇన్నాళ్ళ ఎలుపురు సభ్యులు గట్టిగా విమర్శిస్తూ వీటిని వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు.

ఈ మండలులు వాటికి వున్న అధికారాలను మించి వ్యవహరిస్తున్నాయనీ, ఇతరుల అధికారాలపై జరుపుతున్న ఈ అన్యాయాక్రమణ ఫలితంగా పురపాలక సంఘాలలో పరిపాలనక్రమంగాసాగడంలేదని సభ్యులన్నారు.

ఈ మండలులను రద్దు చెయ్యాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని పురపాలక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎన్. చెంచురామయ్యగారు, శ్రీ సి. వి. కె. రావు (ఇండిపెండెంట్) ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

పురపాలక వ్యవహారాల శాఖ డైరక్టర్, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాధ్యక్షుల మండలి ప్రతినిధులు సమావేశం 1967 అగస్టులో ఈ కార్యనిర్వహణ మండలులను రద్దు చేయమని, వాటి అధికారాలను పురపాలక సంఘాల కార్యదర్శులు సభ్యసభ్య సమావేశం మొదలైన వివిధ అధికార వర్గాలకు అప్పగించమని సూచించారని మంత్రి అన్నారు.

ఈ సూచనను పురపాలక సంఘాధ్యక్షుల మండలికి సంబంధించిన నిర్వాహక సంఘం ఆమోదించినదని, ఇప్పుడు దానిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

కార్యనిర్వహణ మండలిరుపన పరిపాలన పైపైపాటున్నదనే అభిప్రాయం స్వతంత్రా వున్నదని శ్రీ ప్రగడ కోటయ్య ఆరోపించారు.

ఈ మండలుల అధికారాలను ఇతర విభాగాలు అప్పగిస్తూ పురపాలక చట్టాన్ని సవరించనైనా సవరించాలని శ్రీ సి. వి. కె. రావు, శ్రీ కె. బుచ్చిరాయుడు, శ్రీ ఎ. గోవిందరావు ప్రభృతులు కోరారు.

మార్చి 17 న తెలంగాణా సిబ్బంది దినం

హైదరాబాద్, మార్చి 11: మార్చి 17 వ తేదీన తెలంగాణా ఉద్యోగుల దినం మార్చి 24, 25 తేదీలలో పబ్లిక్ వారి నిరసన వ్రతం, ఏప్రిల్ నెల రెండవ వారంలో ఒకరోజు సమ్మె జరపాలని తెలంగాణ ప్రాంతానికి చెందిన ఎన్. జి. ఓ. లు ఉపాధ్యాయులు నిశ్చయించారు.

తెలంగాణ ప్రాంతంనుంచి ముఖ్యమైన రులను తొలగించాలన్న తమ ప్రధానకోరికను సాధించుకోవడానికి వారు ఈ చర్యలు గైకొనబోతున్నారు.

ఈ సందర్భంగా తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘం, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ మండలి ఏర్పాటు చేయబడింది. (యు. ఎన్. ఐ.)

———:o:———

విశాఖ పోర్టర్ హార్బర్ నిర్మాణం

శాసన సభలో మంత్రి జె. వి. వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 11: నాలుగవ ప్రణాళికలో విశాఖపట్నం పెద్ద ఓడలు ఎక్కువగా ఉండే అవుటర్ హార్బర్ నిర్మాణం చేపట్టవలసిందని కేంద్ర రవాణా శాఖ సిఫార్సు చేసిందని, రాష్ట్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జి. వి. నరసింగరావు నేడు శాసన సభలో తెలియ జేశారు. ఈ సిఫార్సును ప్రణాళికా సంఘం ఖరారు చేయవలసి వున్నదన్నారు.

ఈ హార్బర్ నిర్మాణానికి వివరంగా ప్రతిపాదన నివేదిక తయారు చేయడానికి సలహా దారులుగా మున్సుర్బ్ హోహో (ఇండియ) సంస్థను నియమించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం రేవు అధికారులకు అధికారమిచ్చింది. సలహాదారుల నివేదిక అందిన అనంతరం హార్బర్ నిర్మాణ ప్రణాళికపై నిర్ణయం చేయబడవచ్చు.

ప్రధాన మంత్రి లక్షణాలు

లండన్, మార్చి 11: "ప్రధాన మంత్రిగా వుండాలంటే 'కమాండర్' వుండాలి కాని సలహాలు అందుతూనే వున్నాయని" బ్రిటిషు ప్రధానమంత్రి హెరాల్డ్ విల్సన్ గతి దర్శి అన్నారు.

కొన్ని పత్రికల సలహా చూడగా ఇలాగే వుంది. నేను రెండేసి వారాల కొసారైనా నా మంత్రి వర్గాన్ని చిత్రపట చేసేస్తూ వుండాలన్నట్లుగా పత్రికలు సలహాలిస్తున్నారు.

ఒక రేడియో ఇంటర్వ్యూలో వెలెబరి ఆయనను "మీరు మీ పదవ్యోగానికి చాలినంత నిర్దాక్షిణ్యంగాను, కఠినంగాను వుండగలమని అనుకుంటున్నారా? అని అడిగాడు. దానిపై ఆయన ప్రధాన మంత్రిగా వుండాలంటే పనులువాడై వుండాలనే సలహా తాను నిజా పాటిస్తూనే వున్నానన్న జవాబు యిచ్చారు.

ప్రధాని విల్సన్ తమ పట్ల పత్రికలు అత్యంత తీవ్రంగా విమర్శలు చేస్తున్నా యనీ లోగడ ఏ ప్రధాన మంత్రి ఇంత దారుణమైన పత్రికా విమర్శలకు గురి కాలేదని ఈ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. కాని తనను సమర్థించిన వాడుకాదు అడినమాట తప్పుతాడు అంటేనే బాధపడతాను అన్నారు.

కారణం ఏమిటో అంటే ఈ ప్రభుత్వాన్ని పదిలింపుకోవాలి అంటే నన్ను త్రోసి వేయాలని ఈ విమర్శకులకు తెలుసును అన్నారు. ఆయన కొంచెం విరక్తి ధోరణిలో అధ్యక్షుడు ట్రూమాన్ ఒకసారి ఏమన్నారు ? అదే నిజం అన్నారు. ట్రూమాన్ ఒకసారి "పెన్సీ వేడి భరించలేకపోతే వంట ఇంటివదకి ఒప్పుకోలేకపోతే వంట ఇంట్లోనే వుండదల్చుకున్నాను, వుంటాను. వేడిమి భరించాలి" అన్నారు శ్రీ విల్సన్.

మధ్యప్రదేశ్ సంక్షోభం

(1 వ పేజీ తరువాయి)

ప్రస్తావన ఏమీలేదని అన్నారు.

ఎస్. వి. డి, కాంగ్రెస్‌లు మెజారిటీ తమకు కలదంటే, తమకు కలదని చెప్పుకొంటున్నప్పుడు శాసనసభ జగడం మరింత పోతుబడ్డదని, ఎవరికి వె జారిటి కలదో నిర్ణయించేది శాసన సభ అని ఆయన అన్నారు.

ఇది ఇలా వుండగా తాము ఎస్.వి.డి. నుంచి వైదొలగుతున్నట్టు 35 మంది సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారని, ఈ విషయం గవర్నర్‌కు, శ్రీ సింగ్‌కు, శ్రీ మిశ్రాకు తెలియజేశారని తెలుస్తున్నది.

ఉప సభాపతి తిరిగి కాంగ్రెస్‌లో చేరిక

తాను తిరిగి కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నట్టు ఉపసభాపతి రామ్‌కిశోర్ శుక్లా నేడు ప్రకటించారు. తాను సభాపతి పాండేకు ఈ విషయం తెలుపుతూ లేఖ వ్రాశానన్నారు.

అంతకుముందు శ్రీ శుక్లా కాంగ్రెస్ శాసనసభాపక్షం నాయకుడు శ్రీ డి. పి. మిశ్రాతో సమావేశం జరిపారు.

సారంగర్‌రాజా నరేష్‌చంద్రసింగ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పదవీబాధ్యతల స్వీకరణకు తనకు ఇంకా ఏమీ ఆహ్వానం రాలేదని చెప్పారు.

శ్రీ సింగ్ నాయకత్వం స్వీకరించడం మీకు సమ్మతమేనా అని ప్రశ్నించగా, రాజమాత, ఇతర ఎస్. వి. డి. నాయకులు తనను కోరినందున తాను ఆమోదించవచ్చు నన్నారు. అయితే ప్రధానమైన విషయం గవర్నర్ నుంచి ఆహ్వానం రావడమని, అంతవరకు శ్రీ సింగ్ నాయకత్వాన్ని స్వీకరించడం తనకు సమ్మతమో కాదో చెప్పడం వృథా అని ఆయన అన్నారు.

గవర్నర్ అస్వస్థత

మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. పి. రెడ్డి నేటి ఉదయంనుంచి అస్వస్థులుగా వున్నారని, ఆయనను మూడు రోజులపాటు విశ్రాంతి తీసుకొనవలసిందిగా వైద్యులు సలహా ఇచ్చారని రాజభవన్ వర్గాలవారు చెప్పారు. అందువల్ల గవర్నర్ ఈ మూడురోజులు తన కార్యక్రమాలు ఇంటర్వ్యూలన్నింటిని రద్దుచేసుకున్నారు.

బదిలీల ఉత్తరువే అలజడికి కారణం

శాసనసభలో శ్రీ పి. వి. జి. రాజు ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11: తెలంగాణాలో ఉద్యోగం చేస్తున్న ఆంధ్రులను బదిలీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఉత్తర్వులజారీచేయడం వల్లనే ఈ విషమ పరిస్థితి సంభవించిందని అందువల్ల ఈ పరిస్థితికి అంతకూ ప్రధాన బాధ్యులు ముఖ్యమంత్రి అని శ్రీ పి. వి. జి. రాజు నేడు శాసనసభలో పేర్కొన్నారు.

బడ్జెట్ కింద పద్దులపై రెండవ రోజు జరిగిన చర్చలో శ్రీ పి. వి. జి. రాజు (కాం) ప్రసంగిస్తూ ప్రతిచర్యకు సమానమైన ప్రతిచార చర్య ఉంటుందని బవుతిక శాస్త్రం పేర్కొంటున్నదని, దాని ప్రకారం ఒకప్పుడు చేసిన దాని ఫలితం ఈనాడు మనం అనుభవిస్తున్నాము అన్నారు.

మనరాష్ట్రంలో ఇప్పుడు రెండురాష్ట్రాలు ఉన్నాయా అనే భావం కలుగుతున్నదని, భారతదేశంలో ఏ పొరుగయినా ఏ ప్రాంతంలో నయినా వృత్తి జీవనం చేసుకోవడం ప్రాథమిక హక్కుకాదా ? అని ప్రశ్నించారు.

పోలంపాడువంటి ప్రాజెక్టులు ఇంకా మన రాష్ట్రంలో సాధించలేకున్నాము అంటే ఆశ్చర్యంగా ఉందని, అమెరికా, రష్యా వంటి దేశాలలో నిమానాల ద్వారా వ్యవసాయ కార్యక్రమం జరుగుతోందని విశదం చేశారు. రోజుకు ఒక విమానం ద్వారా 50 మైళ్ల నిస్తీర్ణంలో వ్యవసాయ కార్యక్రమం నిర్వహించవచ్చు. రెండుకోట్ల రూపాయలు ఖర్చు అయితే 150 నుండి 200 ల దాకా విమానాలు ఖరీదు చేయవచ్చునని వాటి ద్వారా యావత్తు ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ కార్యక్రమం నిర్వహించవచ్చునని జూచించారు.

పరంగల్, ఖిలాళ వంటివంటి జిల్లాలకు నీటి సరఫరాలో ఇచ్చంచి ఏమిటో అర్థంకాదని, ఆంధ్రలో ఇన్ని నదులు ఉంటే నీటికి కరువా? అని ప్రశ్నించారు.

అఖిలభారత స్థాయిలో విద్యాశాఖ ఏర్పడాలని, త్రిభాషా సిద్ధాంతం అమలు చేయాలని, ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రులను ఉద్యోగాలలో నియమించాలని కోరారు.

దేశమంతా కూడా ఒకే విధమైన శాస్త్రీయ సాంకేతిక పదజాలం తయారు కావాలని ఆయన సూచించారు.

కాంగ్రెసు ప్రభుత్వ బాధ్యత

ప్రస్తుత దుర్భర పరిస్థితికి 12 సంవత్సరాల పరిపాలన సాగించిన కాంగ్రెసు ప్రభుత్వమే కారణమని శ్రీ డి. సత్యనారాయణ (డి. ఎస్.) అన్నారు. రక్షణలు అమలు చేయడం జరుగలేదని అంగీకరించి కూడా ముఖ్యమంత్రి బుజాలుంచుతూ కూర్చుంటే తెలంగాణా వారంతా ప్రత్యేక తెలంగాణా వాదంలో చేరక తప్పదు అన్నారు. తెలంగాణా మంత్రులు తమమంత్రి పదవులు పోతాయా? తెలంగాణా ప్రజకు ద్రోహం చేశారు అని ఆరోపించారు. ముఖ్యమంత్రి పదవిని తెలంగాణా వారికి ఇవ్వాలని శ్రీ అచ్చన్న చేసిన ప్రతిపాదనను ప్రస్తావించి అటువంటిది తాము అంగీకరించము అన్నారు. అదంతా ద్రోహమే అవుతుందన్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఇప్పుడు ఏమి ఉంది బోలె, చిప్ప తప్ప అన్నారు. నిధి అంతా పూర్తిగా కడిగిపెట్టినట్లు అయిపోయింది కదా కాబట్టి నిధులు రూపాయి విలువ తగ్గక ముందు లేటు ప్రకారం లెక్కకట్టి అప్పటి నుండి పూర్తిగా తెలంగాణా అభివృద్ధికి వినియోగిస్తూ ప్రకటన చేయడం ఒక గడువు నిర్ణయించి ఆ గడువులోగా రక్షణలు అమలు చేయడం జరుగాలని అలా అమలు చేయక పోతే ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని కోరారు. అటువంటి పోటు ఉంటే ఉద్యమం నివమించేసే యుక్తి చేయబడుతుందని కాబట్టి ఉద్యమ భవిష్యత్తు మీదనే ఆధారపడి ఉందని అన్నారు. ఆంధ్రులంతా ఒకటే అని బుజాలు చేయగలగుతామా అని ఆశిస్తున్నాము అని ఆయన అన్నారు.

ఆందోళన విషయంలో ఏ ఒకరిపైన నేరం చేయరాదని శ్రీ గడ్డె విష్ణుమూర్తి (కాం) అన్నారు. తెలంగాణా ప్రాంతీయసంఘంసభ్యులు ఉన్నారు. ముఖ్య శాఖలన్నీ తెలంగాణా వారి చేతులలోనే ఉన్నాయి కద ? శ్రీ కుమార్‌లలిత్ వచ్చారు. ప్రభుత్వ లెక్కలు మాయం చేస్తున్నారని అప్పుడే ఆందోళన లేవదీస్తున్నారు. రేపు ఇంకొకరు వచ్చినా ఇంతే కదా అన్నారు. వెనుకబడిన ప్రాంతాలు అక్కడ ఉన్నా వీటి అభివృద్ధికి కృషి చేస్తామని మన ముఖ్యమంత్రి ప్రకటించినందుకు కృతజ్ఞత ప్రకటించి పశ్చిమగోదావరి జిల్లాలో అనేక వెనుకప్రాంతాలు ఉన్నాయని ఆ ప్రాంతాలు అనేకరంగాలలో వెనుకబడిఉన్నవని శ్రీ విష్ణుమూర్తి చెప్పారు.

10లక్షల జనాభాకు 8మిలియనులు రెండు విద్యుత్‌కేంద్రాలను ముఖ్యమంత్రి స్థాపించారన్నారు. పడకలుగల ఆసుపత్రి ఒకటి కూడా లేదని, చింతలపూడితాలూకాలో నూరుగ్రామాలలో 58పంచాయితీలలో వర్షాభావం ఉందని, ఉన్నతాధికారులు వచ్చి పరిశీలించి పోయారు గాని ఇంతవరకు ఉత్తర్వులు రాలేదని చెప్పారు.

ఉద్యమాలనుంచి గుణపాఠం

ఈ నాటి [illegible] పరిస్థితి [illegible] గుర్తించడట్లు లేదు అని శ్రీ కె. [illegible] సింహరావు (కాం) అన్నారు. మామూలుగానే చర్చలు జరుపుకుంటున్నాము. ఆంధ్రప్రదేశ్ ఒకటిగా ఉంటుందా? విడి పోతుంది అనే దారుణసమస్యను ఎదుర్కొంటున్నారు. మూడవ తేదీ తెలంగాణా బంద్, 8, 9, తేదీలలో సదస్సు పూర్తిగా జయప్రదం అయినాయి. వాటిని చులకనగా చూడడం ప్రమాదకరమని శ్రీ నరసింహారావు అన్నారు. ఇతరదేశాలలో నిర్వాసిత ఉద్యమాలనుంచి గుణపాఠాలు నేర్చుకోవాలి. తగిన చర్యలు తీసుకోవాలి గాని నిర్వాసితులలో విరక్తి తీసుకరావడానికి ప్రయత్నించడం సమంజసం కాదు అన్నారు.

అశాంతి అనేది అభివృద్ధి చెందుతున్న సమాజ లక్షణం అని, ఆందోళన అనివార్యం అని అన్నారు. శాసన సభ్యుల పదవి గృహాల వద్ద అధిక సంఖ్యలో పోలీసుదళాలను ఉంచడం సభ్యులకు చిన్నతనంగా ఉందని వారిని వెంటనే ఉపసంహరించాలని కోరారు. జనవరి 19 న అంగీకారం తరువాత ఒక అన్యాయాన్నిఅయినా సరి చేయడమైంది అన్నారు.

కేంద్ర సలహా సంఘం 1959 నుండి ఉందని, ఇంతవరకు ఏమి చేయనిది ఇప్పుడు ఏమి చేస్తుందని, కానీ ప్రయోజనం లేదు అన్నారు. జనసంబంధ శాఖ ప్రచురించి తెలంగాణా గురించిన వాస్తవ విషయాలు అంతా దురభిప్రాయాలు [illegible] రులు చేసేందుకు ఉపయోగపడినవి అన్నారు.

పోలంపాడుకు ఆరుకోట్ల నాక కనీసం 10 కోట్ల రూపాయలయినా కేటాయించాలని అన్నారు.

శాంతి & భద్రతాశాఖ, ఆంధ్ర సర్కిల్

అడ్వర్‌టైజింగ్ ఏజెంటు కావలెను

1969 డిసెంబరులో ప్రారంభమగు మూడు యేండ్ల కాలమునందు ఇంగ్లీషులో ప్రీతయుచేయబడగల ఆంధ్ర సర్కిల్ పెట్రోల్ డైరెక్టరీకి ప్రకటనలు సంపాదించి పెట్టుటకు అడ్వర్‌టైజింగ్ ఏజెంటును నియమించుటకై ఇండియా ప్రెసిడెంటు తరపున పోస్టు మాస్టర్ జనరల్, ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్ వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. పెట్రోల్ ఒకటికి రు. 2/— వంతున (కాస్ట్ పోస్టల్ ఆర్డరు పంపి, పోస్టు మాస్టర్ జనరల్, ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్ వారిఆఫీసునుండి పరతులు మరియు నియమములు, అగ్రిమెంటు, బ్యాంకు గ్యారంటీ వగైరాలతో గల టెండరు పారములు పెట్టు పొందుచున్నారు. ఈ టెండర్లు దు పిదటోగాని తెరువ బడరాదు. టెండర్లు 2–4–69 లేదీ సా॥ 3 గంటలకు మించక డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్, హైదరాబాద్ వారికి చేరునట్లు పంపవలెను. davp 710(685)/68



అవును, పెద్దవడము సరదాగా ఉంటుంది...

...తెలివైన మరియు ప్రేమగల తల్లిదండ్రుల లాంటి పాలనలో, పిల్లలను అన్నీ సమకూర్చితే పాడి జీవితములో ముందుకు పోవుటకు మంచి అవకాశముంటుంది. కాని పిల్లల తిండి బట్టా, చదువూ సంధ్యా, మందూ మాకులను, తదుపరి వారికి మంచి దారిలో పెట్టడానికి డబ్బుకావాలి.

మీ పిల్లలను ఒక దారి చూపించుటలో వారికి సహాయపడండి. మీ పిలవాని పేరుమీదుగా ఒక సైనర్స్ సేవింగ్స్ అక్కౌంటును దేనా బ్యాంక్‌లో ప్రారంభించండి. దానిని వాడంతట వాడే నిర్వహించుకోవచ్చును మరియు విలవ డబ్బుమీద 8½% వడ్డీ లభిస్తుంది.

దేనా బ్యాంక్ లిమిటెడ్

రెజిస్టర్డ్ ఆఫీస్: దేవకరణ్ నాన్జీ బిల్డింగ్స్, 17, హార్నిమన్ సర్కిల్, ఫోర్ట్, బొంబాయి.1

ప్రవీణ్‌చంద్ర వి. గాంధి, చైర్మన్.

RATAN BATRA DB/TEL/140

ఆంధ్రప్రదేశ్‌లో మా బ్రాంచీలు:– హైదరాబాద్ * బ్యాంకు వీధి, సుల్తాన్ బజార్. సికిందరాబాద్ * 116, మహాత్మాగాంధీరోడ్, పంజాబాద్ (హైదరాబాద్ జిల్లా)

అతి సున్నితమైన వాయిల్ యొక్క సొగసు— మురుగులను చేసే మనోహరత్వము గలవి. అందాన్నిచ్చి, లావణ్యమును ఇనుమడింపచేసేవి. ఉత్తమమైన తెల్ల బట్టలమీద ఆకర్షణీయమైన పువ్వుల డిజైనులలో లభిస్తాయి. దావణగేరె కాటన్ మిల్స్ వారి ఈ

గంటల పంచాంగం

శ్రీ శోభకనామ సం. ఫాల్గుణ బ. నవమి 1969 సం. మార్చి 12 బుధవారం

ఉదయం: నవమి: రా. 9.52, మూల: సా. 4.33, వర్జ్యం: ప. 3.3 మొదలు 4.33 వరకు, రా. 1.32 మొదలు 3.3 వరకు.

1969 సం. మార్చి 13 గురువారం

గుణ: దశమి: సా. 7.34, పూ. షా: ప. 2.59, వర్జ్యం: రా. 10.28 మొదలు 11.58 వరకు.

ఆంధ్రపత్రిక యొనరించిన
పరమ యత్నమిదియు తన మనంబునకగు దా
త్రియును నవి సేయుకునికి
మహనీయమౌ పరమధర్మ పథముల కెల్లన్
(మహాభారతము

శ్రీ శోభకనామ సం. ఫాల్గుణ బ. నవమి బుధవారం

రాష్ట్రపరిస్థితి - 2

—:o:—

శాసనసభలో రాష్ట్ర పరిస్థితిపై దర్పు జరిగితే పరిస్థితి విశదమై రాష్ట్రంయొక్క సుస్థితికి అవకరమైన వాతావరణం ఏర్పడుతుందని అనుకొన్నాము. కాని ఈ దర్పు అదో పద్ధతిలో సాగి పరిస్థితిని మరింత సందిగ్ధం చేసింది. ప్రతిపక్ష నాయకులు శ్రీ అప్పన్నగారు ముఖ్యమంత్రిపైనను, కాంగ్రెసు పార్టీపైనను కొన్ని తీవ్రమైన ఆరోపణలు చేశారు. విద్యార్థులను ముఖ్యమంత్రి విడిదీశారని, నల్లబైలమంది కాంగ్రెసు వాదులకు మంత్రి పదవులు ఇస్తామని ఆశగొలిపారని మొదలైన పద్ధతిలో ఈ ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యమంత్రి దర్పు సందర్భంలో ఈ రకం ఆరోపణలకు సమాధానం చెప్పలేదు. ముందు ముందు చెప్తారని భావిస్తున్నాము.

రాష్ట్రంలో పరిస్థితి విపరీతి మైన సందర్భంలో కూడా రాజకీయ నాయకులు తమ ఎత్తులను, ధోరణులను విడవాడికి, సమస్యలకాన్ని పాటించక పత్రికలను ఆడిపోస్తూ, అవాస్తవికమైన ధోరణులలో పడి, పరిస్థితిని మరింత జటిలము, క్లిష్టము చేస్తున్నారు. ఇక్కడ విచిత్రం ఏమంటే, అసలు సాధించవలసిన లక్ష్యంలో ఎవ్వరికీ తేడా లేదు. తెలంగాణాతో సహా రాష్ట్రంలో వెనుకబడి ఉన్న అన్ని ప్రాంతాలను అభివృద్ధిలోనికి తీసుకురావాలి వెనుకబడి ఉన్నవారిని అభ్యున్నతికి తీసుకురావాలి. తెలంగాణా వారికిగాని, మరి ఏ ఇతర ప్రాంతం వారికిగాని అన్యాయం జరుగకూడదు. ఇప్పుడు రాష్ట్రంలో ఖర్చుపెట్టే మొత్తంలో ఎక్కువ భాగం తెలంగాణాలో ఖర్చు పెట్టినా ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. ఎందుచేతనంటే, ఇప్పటి రాష్ట్రం అన్నదే అభివృద్ధి చెందుతున్నది. ఉద్యోగాల విషయంలో తెలంగాణా వారికి తెలంగాణా కుర్రవాళ్ల మీద కేగాక, ఆంధ్రప్రదేశ్ అంతా వారికి ఉద్యోగాలను ఇచ్చినా కాదనే వారు ఉండరు. అటువంటి సందర్భంలో ఈ మనస్తాపదాయకమైన, జాతి అంతికూ అసహనకరమైన, పరిస్థితి ఎందుకు ఏర్పడింది? "ఆంధ్ర" అన్న మాట ఏదో ఆంధ్రుడైనవాడికే ఎందుకు విషయంలయిపోయింది? ఆంధ్రున్ని ఆంధ్రుడే ఎందుకు దండుకొంటున్నాడు? శ్రీ అప్పన్నగారు చర్చ సందర్భంలో అన్నట్లు ఇంగ్రులు చేశారు, తెలంగాణాలోని తెలుగు వారు వేరు అనే దుస్థితి ఇప్పుడు వచ్చింది ఈ మాట అని ఆయన "నాన్నకు, తండ్రికి తేడా ఏమిటి?" అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నలు తెలుగు జాతికి చెందిన వారంతా తమకు తాము వేసుకోవలసి ఉంది. ఇది ఆత్మపరిశోధనకు, ఆత్మకాలుష్యతొలగింపుకు సమయం. అప్పుడు రాజకీయవేత్తలు తరు పాత ధోరణులను వదిలిపెట్టలేకపోవడం విచారాన్ని కలిగిస్తున్నది.

రాష్ట్రంలో ఇటీవలి పరిణతి సందర్భంగా ఒక విషయం కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నది. తెలంగాణాలో తొమ్మిది జిల్లాలు ఉండగా, ఉద్యమం అన్నది కొన్ని జిల్లాలకు మాత్రమే పరిమితమై నడిచింది. అందులోను మంత్రి పదవులలో ఉన్న మంత్రి పదవులమీద ఆశలు ఉన్నట్లు చెప్పబడుతున్న తెలంగాణా నాయకులు గల ప్రాంతాలలో ఉద్యమంతీవ్రమయం దాల్చి నడిచినట్లు, ఈ ఉద్యమాన్ని విశ్లేషించి చూడగలిగితే నిజం అవుతుందని అంటున్నవాళ్లు ఉన్నారు. ఇది ముఖ్యంగా పరిశీలించవలసిన విషయం.

ఈ పరిస్థితిని చూస్తే తెలుగు జాతికి చైతన్యం అన్నది ఉన్నదా అనిపిస్తుంది. ప్రత్యేక తెలంగాణా వంటి మానసికి వైపరీత్యాలు మానసికి స్థబ్దతిని కూడా మండూక తత్వాన్ని చెబుతాయే గాని, ముందుచూపును దూరదృష్టిని ప్రతిబింబవు. కాని ఆ స్థబ్దత మన ఎదుట నిలిచినప్పుడు, దాన్ని పరిశీలించి, విశ్లేషించి చికిత్స చేయవలసి ఉంటుంది. ఇందుకు మన రాజకీయవేత్తలు చాలుతారా? ఒక పాత్రికుడు "రాజకీయాలు అన్నవి ఇవ్వాళ్టి సమస్యలకు నిన్నటి పరిష్కారాలు కుదురుస్తాయి" అన్నాడు. మన రాష్ట్రంలో పరిస్థితికి ఎంతో అడ్డు గుడ్డలు ఈ అభిప్రాయం పడుతోంది. రాజకీయ నాయకులు, రాష్ట్రంలోని ఇతర నేతాధవులు లేక ఇవ్వాళ్టి సమస్యలకు ఇవ్వాళ్టి పరిష్కారాలను సాధించగలిగినప్పుడు, ఈ సమస్యలకు నిజమైన పరిష్కార మార్గం — దీనికిటిని చీల్చుకు పెచ్చే సూర్యుని కాంతిలాగా గోచరిస్తుంది. ఇట్టి ఆలోచనలకు రాష్ట్రంలో అన్ని వర్గాలకు చెందిన బుద్ధిజీవులు పూనుకొని, అఖండమైన తెలుగు జాతికి చరిత్రలో ఎక్కువలలో, ఉచితజ్ఞతలో ఉన్న మచ్చను పేరును నిలబెట్టడానికి, తెలుగు జాతి చరిత్రలో కనీవినీ ఎరుగని క్లిష్టస్థితి ఏర్పడినప్పుడు, తెలుగు మనీషులు త్రికరణములను ఆ పరిస్థితియందు పెట్టి సదయక్ పరిష్కారాన్ని సాధించుకోగలరన్న మన్నన సాధించడానికి ఇప్పుడు కృషి చేయవలసి ఉంది.

—:o:—

విజయవాడలో కల్యాణ మంటపం

తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించనున్నట్టు వెల్లడి

విజయవాడ, మార్చి 11: తిరుమల తిరుపతి దేవస్థానముల సమాచార కేంద్రం స్థానిక సలహా సంఘం 13 వ వార్షికోత్సవం నిన్న ఇక్కడ ఫిలిం ఛాంబర్ భవనము హాలులో జరిగింది.

నిన్న సాయంత్రం జరిగిన సభకు పల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ప్రభాకరరావు అధ్యక్షత వహించారు. ఆయన ఈ సంవత్సరంలో హిందూమతం, తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణను, విజయవాడ సమాచార కేంద్రం కృషిని ప్రశంసించారు. ఇక్కడ వెలకొల్పబడిన గీతామందిరంలో ప్రతిష్ఠాలయం వెలకొల్పాలని ఆయన సూచించారు. గీతామందిరం, కల్యాణ మంటపం త్వరలో నిర్మింపబడగలవన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

సుప్రభాతం పోటీలో గెలుపొందిన వారికి శ్రీమతి చేబ్రోలు ప్రభాకరరావు బహుమతులు పంచారు. మొత్తం 24 మంది పోటీలలో పాల్గొన్నారు. వి. ఎస్. సుందరం, ఎ. వి. ఎస్. వి. ప్రసాద్, కుప్పా సుబ్రహ్మణ్యశర్మ ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందారు.

డాక్టర్ బి. ఆర్. శర్మ, శ్రీ పేరాల భరత శర్మ, శ్రీ రామచంద్రరావు కూడా ప్రసంగించారు.

శ్రీమతి సుభద్రా శ్రీనివాస్ నివేదిక చదువుతూ, విజయవాడ సమాచార కేంద్రం కార్యకలాపాలను వివరించారు. విజయవాడలో గీతామందిరం నిర్మాణానికి తిరుపతి తిరుమల దేవస్థానం అంగీకరించిందని, కల్యాణమండపం నిర్మాణానికి కూడా సంసిద్ధత తెలిపిందని నివేదికలో వెల్లడించారు.

సభానంతరం శ్రీ సూరల విద్యుత్సౌధరావు గారి కచేరి, శ్రీ అమ్మల విశ్వనాథ భాగవతార్ హరికథాగానం జరిగింది.

వియత్నాంపైవిబంధ రాజ్యాల వెఖరి

విత్సన్ విమర్శించారన్న వార్త: దినేష్‌సింగ్ ఖండన

న్యూఢిల్లీ, మార్చి 11: వియత్నాం సమస్యపై విదేశ రాజ్యాల వైఖరికి విచారం వ్యక్తం చేస్తూ, అమెరికా అధ్యక్షుడు విత్సన్‌కాని, ఆయన సహోద్యోగులకాని ఏకైక ప్రయోజనం భారతప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా శాఖామంత్రి శ్రీ దినేష్‌సింగ్, నిన్న లోక్‌సభలో చెప్పారు.

శ్రీ హేంద్రప్రకాశ్‌కార్ సవరణను పేర్కొంటూ శ్రీ సింగ్ సభలు చెబుతూ ఉద్ధరణాంశాలు, శాంతియుత మార్గాలద్వారానే వియత్నాం సమస్య పరిష్కరించబడగలని ప్రభుత్వం ఎప్పుడూ విశ్వసిస్తున్నది అన్నారు.

పారిస్‌లో ఇప్పుడు జరుగుతున్న చర్చలపట్ల మనం హర్షం వ్యక్తం చేశామని, ఈ చర్చలు శాంతియుత పరిష్కారానికి దారితీయగలని మనం ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

ఈ అవకాశాన్ని భవిష్యత్ జరిగినచో చర్యలను ఏ పద్ధతులు తీసుకొనబోవని మనం ఆశిస్తున్నామని కూడా ఆయన అన్నారు.

వాస్తవ నాయకత్వానికి విబంధరాజ్యాలు చట్టేణ వియత్నాంలో దాడులు కొనసాగుతున్న సంఘటనలపై మనం విచారపడవలసి వస్తున్నదని పత్రికలలో వచ్చిన వార్తలను శ్రీ త్యాగి ప్రస్తావించారు. ఈ ప్రకటనలను గురించి విదేశాంగమంత్రి తెలియకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ దాడులు ఆపవలసిందిగా ఉత్తరవియత్నాంను ఎందుకు కోరరు? ఉత్తరవియత్నాంను ఎందుకు ఖండించరు? అని ఆయన ప్రశ్నించారు.

ఈ ప్రశ్నకు కమ్యూనిస్టులు అభ్యంతరం చెప్పినప్పుడు స్వల్పంగా ఘర్షణ జరిగింది.

శ్రీ యోగేంద్రశర్మ (మి. శ) మాట్లాడుతూ, వియత్నాంలో దురాక్రమణను కొనసాగిస్తున్నదని అమెరికాయే సన్నారు.

శ్రీ దినేష్‌సింగ్ మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుని పత్రికాగోష్ఠి కాపీ తనకు అందినదని, దాని త్యాగి చేర్కొన్న విషయాలు అందులో లేవని అన్నారు. అమెరికా అధ్యక్షుడు విబంధ దేశాలను గురించి ఏమీ చెప్పలేదని, ఆయన సలహాదారులు కూడా అలాంటి ప్రకటనలు చేయలేదని ఆయన అన్నారు.

జూనియర్ కాలేజీలు

(7 వ పేజీ తరువాయి)

చేసి రేడియోద్వారా ప్రచారం చేయడం రాష్ట్రప్రభుత్వానికి గౌరవం కాదు అన్నారు. చివరి డైనేజీ పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులను తొలగించాలని సూచించారు.

హరిజన, గిరిజన సంక్షేమం కోసం ఒక కోటి రూపాయలు కేటాయించడంకు శ్రీ అప్పిరెడ్డి జోనప్ (కాం) కృతజ్ఞత తెలిపారు. మొన్నటిదాకా ఏర్పడ్డ ప్రజాసమితికాని యింకా అడగాలని కోరారు. 35 లక్షలమంది కర్మకారులున్న బెల్లంపల్లి డిపోలో లక్షల రూపాయలు ఏమి పరిపోయిందని ప్రశ్నించారు. ప్రాథమికవిద్యకోసం హరిజన, హరిజన క్రైస్తవ ప్రాంతాలలో ఇంకా ఎంతో కృషి చేయవలసి ఉన్నదని, ఉన్నతవిద్యకోసం వచ్చిన్నప్పు మొత్తంలో కొంత తరలించి యీ ప్రాథమిక విద్యాపనుల కోసం వినియోగించాలని కోరారు. [illegible] వచ్చించినందు వల్ల నిరుద్యోగుల సంఖ్య అల్పరిమూకలసంఖ్య హెచ్చుగలియడంకాదా అన్నారు. హరిజనవాడలో ఉపాధ్యాయు—విద్యార్థి నిష్పత్తి తగ్గించి పాటశాలలు ఎక్కువ చేయవలసిందిగా కోరారు.

విజయవాడ పురపాలక సంఘం పరిధులలో హరిజన ఇండస్ట్రియలాలను హరిజనులుతప్ప మరెవరు కొనకూడదని, ఉన్నట్లుగానే నాగార్జున సాగర్‌కింద హరిజన భూములను హరిజనులు తప్ప మరెవరు కొనకుండా నిషేధించాలని కోరారు.

ఆంధ్ర, తెలంగాణా లందోళనల విజయవాడలో లయోలా కళాశాల విద్యార్థులకొరకు సమ్మెచేయకపోయినా, క్రైస్తవ మిషనరీలు విద్య నిస్తున్న పాటశాలలు క్రమశిక్షణ ఆటంకపడ్డ ఆదర్శప్రాయమైనవని ఆయన శ్లాఘించారు. జనవరి 19 అంగీకారం ఏర్పాటు చేయడంలో మన ముఖ్యమంత్రి స్వర్గీయ వల్లభాయ్ పటేల్‌వలె ఎంతో సమర్థతతో, ప్రతిభతో, పటుతరతో వ్యవహరించారని ప్రశంసించారు.

శ్రీ చిలూరి (కాం): ప్రసంగిస్తూ, తెలంగాణాలో మారుమూల గ్రామాలలో కూడా ప్రజలందరూ చక్కగా ఉర్దూ మాట్లాడగలరని, ఆంధ్ర—తెలంగాణా ప్రజల భావసమైక్యతకోసం ఆంధ్రులందరూ తమ మాతృభాషకుతోడు ఉర్దూ కూడా నేర్చుకోవాలని సూచించారు. ఉర్దూ ఉన్నత పాటశాలలను ఎక్కువ చేయాలని ఉర్దూ మాతృభాషకల వారికి 'ఉర్దూల' విద్యాల 'దన అవకాశాలు కలుగచేయాలని కోరారు.

మన విశ్వవిద్యాలయాల దుస్థితి-2

అలహాబాదులో కొంతమంది విశ్వవిద్యాలయ అధ్యాపకులతో కలిసి విందారగిస్తుండగా ఇప్పుడు మా సంభాషణ భవిష్యత్తు మీదికి మళ్లింది. అలహాబాదు విశ్వవిద్యాలయం త్వరలోనే ప్రాంతీయమయంగా మారిపోతుందని మా అందరికీ అనిపించింది. ఇప్పటికే అధ్యాపక పదవి ఎవరైనా దరఖాస్తు పెట్టుకుంటే అ వ్యక్తికి హిందీలో పాటాలు చెప్పడం రాకపోతే ఆయనకి ఆ పదవికి తీసుకుని అవకాశం అలవాటు ఉండటంలేదు.

ఈ స్థితిలో ఇంకా ఏం జరుగుతుంది? బహుశా కులతత్వం ఇంకా బలంగా వ్రేళ్ళు తన్నుకోవచ్చును. ఒక తరగతిలో బ్లాక్‌బోర్డు మీద 'టాకూర్లు వర్ధిల్లాలి, బ్రాహ్మణులు నశించాలి' అని వ్రాసి వున్నది (విత్రం ఏమటంటే ఇటీవలి సంవత్సరాలలో విశ్వవిద్యాలయ విద్యార్థుల సమాన్య అధ్యక్షులలో పలువురు బ్రాహ్మణులే). అలహాబాదులో విశ్వవిద్యాలయంలో టాకూరు, యాదవ్ కులాలవారు సైకి పన్నున్నట్టు కనబడుతున్నది (1964 వ సంవత్సరంలో విద్యార్థులలో మూడింట సంబైన ఇద్దరు బ్రాహ్మణులు). ఈ రెండు కులాల వారు ఒకరితో ఒకరు చేరిపోతున్నారు. అలా కలిసి వుండటంలో వారికి ఎన్నో ప్రయోజనాలు కనబడుతున్నాయి.

మరొక్క విషయం కూడా మనం అర్థంచేసుకోవలసినది. అది, విశ్వవిద్యాలయ నిర్వహణ మరింత మందబడుతుంది జాస్తుగా, అధ్వాన్నం పెరిగిపోతాయి. డబ్బు కొరత పెరిగిపోతూ వుంటుంది. నేను నివేదికలో తొమ్మిదేళ్ళక్రితం అలహాబాదు విశ్వవిద్యాలయాన్ని సందర్శించాను. అప్పటికే ఇది ఎన్నో సమస్యలు వచ్చాయి. దాని వద్ద చెప్పాను. విద్యార్థుల సంఖ్య ఇంచుమించుగా 6,427 మంది మంది ఉపాధ్యాయులు తొమ్మిదేళ్ళ క్రితం మంది ఉండేవారు. విద్యార్థులు పెరిగిపోతూన్నారు, కోటు చెల్లు లక్షల నలభై వేల రూపాయల మంది ఇరవై లక్షల ఇరవై నీలుగువేల రూపాయలు (1967—68 వ సంవత్సరంలో) పెరిగింది. పరిసర వాతావరణం పరిపరి అధ్వాన్నంగా తయారైంది. ఉదాహరణకు మ్యూజియం కళాశాల తన క్రమము కోల్పోయి ఎంతో అశ్లీలమయంగా ఉండేది. ఇప్పుడు అది ఆశ్లీలమయంగా లేదు. పోలీసులు ప్రతి సంవత్సరం నుండి పన్నులను కట్టి గ్రంథాలయ, నిధులకి చేతికి అందే మొత్తానికి అధ్వాన్నం లేదా తేడా ఉంటూ వస్తున్నది. 1966—67 వ సంవత్సరంలో అది రూ. 24.5 లక్షలు. 1965—66 వ సంవత్సరంలో అది రూ. 25.5 లక్షలు. ఈ విషయాన్ని కోశాధికారి నిక్కచ్చిగా చెప్పారు: "ఎవ్వరు చూసినా డబ్బుకు ఇబ్బంది పడుతూ వుండే విశ్వవిద్యాలయానికి ఎలుగంటే ఉత్సాహం ఉండదు. అత్యవసర ఖర్చులకు డబ్బు ఎక్కడ నుండి తేవడమా అని ఎప్పుడూ ఆందోళనపడుతూ వుండటంవల్ల విశ్వవిద్యాలయానికి ఉత్సాహం అంతా చచ్చిపోతుంది. అందువల్ల అది భావాలకు, పరిశోధనకు ఇరోధికంగా తోడ దకేకపోతుంది

విద్యార్థులు విశ్వవిద్యాలయాలకు చేసేదేమీ లేదని మనం తరచు ఆరోపిస్తూ వుంటాం. ఇప్పుడు విశ్వవిద్యాలయాలు విద్యార్థుల కొరకు ఏం చేస్తున్నాయని ప్రశ్నించాల్సిన సమయం వచ్చింది. అలహాబాదు విశ్వవిద్యాలయం అత్రశ్రద్ధకు, అసహ్య నిర్వహణకు ఉదాహరణగా ఉన్నది. సమాన్య అధ్యక్షులకు విశ్వవిద్యాలయం ఎలా సడిపింపబడుతున్నదో కరతలామలకమే. విద్యార్థులకు కామన్ రూములు లేవని, వాటర్ కూలర్ స్థితి, హాస్టళ్ళలోని స్థితిగతులు బాగుండలేదని, లైబ్రరీలో పుస్తకాలు ఒక పద్ధతిలో పద్దులపై వుండవని హాస్టళ్ళలో లేని విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రతినిధుల (డెలిగేస్) పద్ధతి పూర్తిగా విఫలమైందని వారితో ఒకరు నాతో చెప్పారు. ఇవన్నీ శ్రీ విశ్వవిద్యాయంలోని లోపాలు. విశ్వవిద్యాలయ నిర్వహణ బాగుండలేదు. కాపర్సిన డబ్బులేదు. అందువల్ల ఉపాధ్యక్షుడు ఎక్కువకాలాన్ని డబ్బు రాలేదంటూ ఎగ్జామినర్లు, చేసే పిర్యాదులవంటి నిరాకరిస్తాయి విద్యకు సంబంధించని విషయాలను గురించి, విశ్వవిద్యాలయం పిల్లలను ఎలా చెల్లించాలా అని, ఇంకా ఇలాగే ఇతర విషయాలను గురించి చెప్పుచూ వస్తున్నది. చిన్న కట్టడాన్ని కట్టాలన్నా ఎంత లేదన్నా ఒక ఏడాది పడుతుంది.

విశ్వవిద్యాలయం పిల్లలను చెల్లించలేక పోతున్నదంటే ఆశ్చర్యం ఏమీలేదు. లోటు ఏటేటా ఒక పద్ధతిలో పెరిగిపోతున్నది. విశ్వవిద్యాలయానికి డబ్బు లేకుండా చేస్తున్నందుకు కోశాధికారి రాష్ట్రప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఆయన చివరికి 1968—69 వ సంవత్సరపు బడ్జెటు ప్రసంగంలో ఇలా అన్నారు: "ఈ విషయాన్ని నేను, ఏటేటా కొంత వివరంగా చెబుతూ వచ్చాను. ఈ ఏడాది ఊరుకున్నాను. మీరు గనక చెబుతున్నాను. చెప్పిందే చెప్పిచెప్పి విసిగెత్తిపోయాను. అలా చెప్పిందే చెప్పడం వల్ల వచ్చిన ఫలితం ఏమీ లేదు." సమాన్య పెద్దలు, కొంతమంది అధ్యాపకులు ప్రత్యేక విద్యార్థులను (ప్రత్యేక శ్రద్ధతో చూస్తారని సోదాహరణంగా చెప్పారు. విదేశకాల రిపోర్టు

శ్రీ చంచల్ సర్కార్

పిటీషన్లను ఎదుర్కోవడానికి విశ్వవిద్యాలయం ఎంత ఖర్చు పెడుతుందో కూడా వారికి తెలుసును (ఏడాదికి ఏడైయ్యేటప్పుడు రూపాయలు ఖర్చు పెడుతుందని వారు చెప్పారు.)

విద్యార్థులకు సంబంధించిన విషయాలలో విద్యార్థులను సంప్రతించాలని విద్యార్థులు కోరుతున్నారు. వారి కోర్కెల పరిశీలనకు సిద్ధమని వారిని అలహాబాదు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఇటీవల ముక్తాయించి విద్యార్థులతో ఒక సభలో సంప్రతింపుల సమావేశం ఏర్పాటు చేశారు. (పీఠంలో ఇద్దరు వార్డన్లతోపాటు అధ్యాపకులు తొమ్మిదిమంది విద్యార్థులు ఇరవై ఒక్కమంది ఉన్నారు) ఇది ముఖ్యంగా విశ్వవిద్యాలయ వాతావరణానికి సంబంధించిన కోర్కెలను గురించి చర్చించే సంఘం అని తాను భావిస్తున్నానని, అయితే కోర్కులోనికి విషయంతో సహా అన్ని విషయాలను చర్చించవచ్చునని, ఏ విషయమూ నిషేధం కాదని ఉపాధ్యక్షుడు నాతో అన్నారు. విద్యార్థుల సంక్షేమ విషయాలపై తన సంఘానికి అధ్యక్షుడిగా ఉంటారు ఇలా ముఖ్యమైన సంఘానికి మారే ఎందుకం అధ్యక్షత వహించకూడదని ఉపాధ్యక్షుడిని అడిగితే అవసరమైతే అలాగే చేస్తానన్నారు అలగున.

విద్యార్థుల భూమిక జరిపితే ప్రస్తావనకు వస్తూఉంటుంది కాబట్టి సమాన్యను కూడా కొంత సంప్రతించాలి. ఈ విషయంలో ఉత్తర, దక్షిణ ధ్రువాల్లాంటి రెండు అభిప్రాయాలు ఉన్నాయి. సమాన్యను నడిపించేవారికి అందరి పద్ధతులు అంతగా ఉండవని, విద్యార్థులలో అధిక సంఖ్యాకులు ఉదాసీనంగా ఉంటారని కొందరు అభిప్రాయపడుతున్నారు. సమాన్య అధ్యక్షుడిగా ఎవరు వచ్చినా ఆ వ్యక్తి తాను కొన్నాళ్ళపాటు విశ్వవిద్యాలయాన్ని బంద్ చేయలేకపోతే అధ్యక్షుడిగా తాను విఫలుడనైనానని భావిస్తాడని వారు అంటున్నారు. సమాన్య నిధులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, తన అదీనంలోఉన్న ఉపకారవేతనాలను పంచిపెట్టడంలో ఎటువంటి సూత్రాలను పాటించడంలేదని వీరు చెబుతున్నారు. సమాన్యను నడిపించేవారు మాత్రం ఇందుకు భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థులలో అత్యధిక సంఖ్యాకులకు తాము ఏకైక ప్రతినిధులమని వారు భావిస్తున్నారు. విద్యార్థులు ఎప్పుడు చూసినా గడ్డుస్థితిలో ఉంటున్నారు. ప్రసంగాలు, చర్చలు, సదస్సులు, మున్నగువాటిని దృష్టించిన అత్యంత ఆశ్చర్యకరమైన కార్యక్రమాన్ని తాము నడిపిస్తున్నామని సమాన్య పెద్దలు చెబుతున్నారు.

నిజం శ్రీ రెండిటి నడుమ ఉన్నది. విద్యార్థులలో అత్యధిక సంఖ్యాకులకు సమాన్యలో ఆసక్తిలేదని చెప్పగలను. సమాన్యలో సభ్యత్వం నిర్బంధమే అయినా సమాన్య ఎన్నికల్లో ఎప్పుడూ వోట్లు రెండువేల ఎనిమిది వందలకు మించవు. గడచిన దశాబ్దంలో సమాన్య బహిరంగంగానే ఆందోళనలు చేయలేదని. అందువల్ల సాంస్కృతిక కార్యక్రమాలకు వ్యవధి లేకపోయింది. సమాన్య, విద్యార్థులు రాజకీయాల్లో పాల్గొనాలని, సమాజ విద్యాజీవితంపై ప్రభావాన్ని చూపించే సమస్యలను గురించేకాకుండా భాషాసమస్య లేక కనీస అవార్డువంటి జాతీయ సమస్యలను గురించి కూడా ఆందోళన జరపాలని సమాన్యతాలూకు కార్యవాదులు అభిప్రాయపడుతున్నారు. వారిలభిప్రాయం చెప్పుకొనవచ్చిన

అలహాబాదు విశ్వవిద్యాలయం ఇలా ఎక్కడో తుపాకులు పేలుతున్న ధ్వని వినిపించింది. అతను తిట్టుకుంటూ వాడు.

ఇండిని గాడిమంచి తప్పించి, ఇంకోకదారిని పట్టుకొంటాడు. అతడు ఆ రాంచికే పోతుంది.

అనే పేరు కల ఒక అమెరికన్. కాని అలహాబాదు అధ్యాపక వర్గాలలో ఎవరికీ ఆయన పేర్లైనా తెలియదు.

ఏకమొత్తంగా అధ్యాపకులు ఈ విషయంలో తమకు ఎటువంటి సంబంధం లేకుండా తప్పించుకుంటున్నారు. విద్యార్థి రాజకీయాల్లో పాల్గొంటే తప్ప — అది ఎప్పుడూ నిర్మాణాత్మకమైన భూమిక కాదు—వారు మొత్తంమీద విశ్వవిద్యాలయ సమస్యలకు, విద్యార్థుల సమస్యలకు దూరంగా ఉంటున్నారు. వారి వాదం ఇలా ఉన్నది—ఇది మా బాధ్యతకాదు, ప్రభుత్వం, పరిశ్రమ మరెవరైనా ఈ సమస్యలను పరిష్కరించాలి. వాదానికి పై మూడు లేక ఇరవై యైదు పీరియడ్ల దాకా పాటాలు తీసుకునే వారు కాని 'సదస్సు'లు నడిపేవారు కాని (ఇదివరలో చర్చా సమావేశాన్ని ఇద్దరు లేక ముగ్గురు విద్యార్థులు పాల్గొనడానికి ఉద్దేశించారు. ఇపుడు తరచు ముప్పైమంది పాల్గొంటున్నారు) యువక అధ్యాపకులలో కొందరు అఖిలభారత సర్వీసుల పరీక్షకు కూర్చోవాలనుకుంటున్నారు.

అధ్యాపకులు తమ బాధ్యతను తప్పించుకుంటున్నారు. ప్రభుత్వం ఎక్కువ నిధులు కావాలన్న విజ్ఞప్తిని పెడచెవిని పెడుతున్నది. నిర్వాహకులు విద్యార్థుల పట్ల ఉదాసీనంగా ఉంటారు. వారికి విద్యార్థులతో సంబంధాలు లేవు. విద్యార్థులు ఎవరికీ అక్కర్లేదు. వారికి ఏ వ్యాపకం అక్కర్లేదు. వారిలో ప్రమాణాలను బట్టి చెప్పకోవాలంటే ఇటీవలి వరకు చిన్న విశ్వవిద్యాలయమే అయిన అలహాబాదు విశ్వవిద్యాలయం ఇలా అధోగతిలో ఉన్నది. భారతదేశంలోని పలు విశ్వవిద్యాలయాల స్థితి కూడా ఇదే.

ఉమ్మడి జాబితాలో మద్యనిషేధం

కేంద్రానికి సదస్సు సిఫా

న్యూఢిల్లీ, మార్చి 11: రాజ్యాంగ 47 వ నిబంధన కింద ఒకే రకమైన మద్య నిషేధం చట్టం కేంద్రం మద్య నిషేధం జాతీయ సదస్సువారు చెశారు. సదస్సు రెండు లోపాలు మద్య నిషేధం ఉమ్మడి జాబితాలో లభించినవే రాజ్యాంగాన్ని సర్దుబాటు న్నారు. వివిధ రాజకీయ పార్టీ సంస్థలు, ప్రతినిధులు సాంఘిక, నిర క్రమాల కార్యకర్తలు సదస్సుకు వారు. మద్య నిషేధం కింద చేసి కు ఎక్కువ శిక్ష విధించాలని, సి కు ఇంక రైస్‌సెస్సులు ఇవ్వరాదని సదస్సువారు సిఫారసు చేశారు.

మద్య నిషేధాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్న లంకాన్ని మొరార్జీ దేశాయ్ వారు.

దేశ జనభాలో నూటికి 80 మంది రోగాదులకు లబడలేదని శ్రీ మొరార్జీ చెల్కొన్నారు. రోగాదులకు అలవారిలో కూడా నూటికి 80 మంది ఒక రకంగా దానినుంచి విముక్తులు చూస్తున్నారన్నారు.

(రోగ బలిచిన కొద్ది మందికోసం నిషేధాన్ని సడలించడం తప్పు అని అన్నారు.

కేవలం కాంగ్రెసు వారే ఒక్కరే నిషేధం పూర్తిగా కావాలని కోరడం లేదనడం రాష్ట్రంలో పూర్తిగా నిషేధం కావాలన్నది డి. ఎం. కె. పై ఆయన ప్రస్తావించారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు: మార్చి 12 బుధవారం తిథి మంచిదికాదు. సాయంత్రం 4—33 వరకు నక్షత్రం మంచిది తరువాత మంచిదికాదు. 13 గురువారం తిథిమంచిది. మధ్యాహ్నం 2—59 వరకు నక్షత్రం మంచిది కాదు. తరువాత మంచిది. ప్రయాణాలకు మార్చి 12 బుధవారం తిథి మంచిదికాదు. సాయంత్రం 4—33 వరకు నక్షత్రం మంచిది (వ్యతిపాతయోగం మంచిది) తరువాతమంచిదికాదు. (శివత్వయోగం మంచిది) 13 గురువారం—తిథిమంచిది. మధ్యాహ్నం 2—59 వరకు నక్షత్రం మంచిదికాదు. (ధాత్రియోగం మంచిది) తరువాత సామాన్యం (సాధ్యయోగం మంచిది) (నక్షత్రమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదినఫలం: మార్చి 12 ఈ సంవత్సరం మీస్వంతపనులు సులువుగానేనెరవేరుతాయిగాని ఇతరులు సమిత్తంపేరు ప్రజ పొందుతూ వస్తుంది. ఎత్తిలో సాటివారి పోటీని ఎదుర్కొని అనుకూలతను సాధించగలరు. వ్యాపారిత్యా చేసే ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీరు ఇదివరకు చేసిన నిర్ణయాలు సరియైనవని రుజువు కావడం వలన సాటివారిలో గౌరవం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. విద్యార్థుల కొంచెం శ్రమపడి కృషిచార్యులు కాగలరు.

12_3_1969 బుధవారం

శ. సం. 1890 ఫాల్గుణమాసం—21

మేషం

ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. బంధు మిత్రులను కలుసుకొంటారు. అశ్విని నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు

వృషభం

వృత్తి వ్యాపారాల్లో అనుకోని చికాకులకు గురికాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యంచేసి కోవడం తగదు. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది. రోహిణి నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. కుటుంబ సంతోషం లభిస్తుంది. ఆర్థికం బాగా ఉంటుంది. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

వృత్తిలో సాటివారితో పోటీ పెరుగుతు